# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 103 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 15 - ఏప్రిల్ - 2025


## అంబేద్కర్ అభయహస్తం అమలు చేసేదెప్పుడు?..

# దళితులకు 12 లక్షలు ఇచ్చేదెప్పుడు?: కేటీఆర్

- కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్
- ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు.
- బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు.
- దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు.




హైదరాబాద్: కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. మిగతా..2లో

రాష్ట్రంలో ఉన్నది అంబేద్కర్ రాజ్యాంగమా?

## రేవంత్ రాజ్యాంగమా?

**దళితుల మీద దాడిపై ఎమ్మెల్సీ కవిత ధ్వజం**

- ★ దళితులపై పోలీసుల దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు.
- ★ దళితుల బట్టలు విప్పి అరెస్టు చేసేంత ధైర్యం పోలీసులకు ఎవరిచ్చారు ?




కామారెడ్డి జిల్లా లింగంపేటలో దళితులపై పోలీసుల దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. దళితుల బట్టలు విప్పి అరెస్టు చేసేంత ధైర్యం పోలీసులకు ఎవరిచ్చారు ? ఎవరి దన్ను చూసుకొని పోలీసులు విర్రవీగుతున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో దళితులపై పోలీసుల దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు

# తెలంగాణ మంత్రులు

- ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్న మంత్రి
- జీవో మొదటి కాపీనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించినట్లు వెల్లడి
- సోమవారం నుంచి భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామన్న దామోదర




తెలంగాణ : సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేశామని, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేశామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఆయన పేర్కొన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవోను విడుదల చేసి, మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు వారు చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మాట్లాడారని, కానీ ఏ ఒక్క పార్టీ కూడా దీనిని ముందుకు తీసుకువెళ్లలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఈ రోజు నుంచి అమల్లోకి వస్తుందని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదని ఆకాంక్షించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కొన్ని వేల విజ్ఞప్తులను స్వీకరించి వాటిని అధ్యయనం చేశామని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఇకపై వచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని మిగతా..2లో

## అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన మళ్లీ ప్రారంభిస్తా

# సీఎం చంద్రబాబు

**పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నానని సీఎం**

- గుంటూరు జిల్లా పొన్నెకల్లులో సీఎం చంద్రబాబు పర్యటన
- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు
- దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు.




అమరావతి : సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అలానే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని తెలిపారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో సీఎం పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారని అన్నారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు.

**అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన మళ్లీ ప్రారంభిస్తా: సీఎం చంద్రబాబు**

ఎస్సీ వర్గానికి చెందిన మిగతా..2లో

రైతులకు బిగ్ అలర్ట్.. ఏపీలో వానలు.. వరుసగా మూడు రోజులు




- వర్షాలపై అమరావతి వాతావరణ కేంద్రం బిగ్ అప్డేట్ ఇచ్చింది.
- రాగల మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు,
- ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెల్లడించింది.

అమరావతి, ఏప్రిల్ 14: తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షాలు రైతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణంలో మార్పులు వెనువెంటనే చోటు చేసుకుంటున్నాయి. అప్పుడే ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. ఉన్నట్టుండి వర్షాలు పడుతున్నాయి. దీంతో వర్షాలు ఎప్పుడు పడతాయో తెలియక ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ఇప్పుడు తాజాగా వర్షాలపై అమరావతి వాతావరణ కేంద్రం లేటెస్ట్ అప్డేట్ ఇచ్చేసింది. వచ్చే మూడు రోజుల పాటు ఏపీలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించారు. మిగతా..2లో

## ప్రియాంక గాంధీకి పదోన్నతి..

# కాంగ్రెస్ కసరత్తు

- ★ ప్రియాంక గాంధీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ నిర్దిష్ట బాధ్యతలు లేవు.
- ★ ఇటీవల జిల్లా అధ్యక్షులకు పార్టీలో కీలక పాత్ర ఉంటుందని ఖర్గే ప్రకటించారు.
- ★ ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించడం వెనుక ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషించారు.




న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున సంస్థాగత మార్పులకు సిద్ధమవుతోంది. అహ్మదాబాద్‌లో ఇటీవల ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశం, ఏఐసీసీ ప్లీనరీలో ఈ మేరకు చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కీలక మార్పులకు కసరత్తు చేస్తోంది. పార్టీ కోసం పనిచేసే వాళ్లు ఉండొచ్చు, ఇష్టం లేని వాళ్లు రిటైర్ కావచ్చు..అంటూ మల్లికార్జున్ ఖర్గే అహ్మదాబాద్ ప్లీనరీలో స్పష్టమైన హెచ్చరికలు సైతం చేశారు. పార్టీ సంస్థాగత మార్పుల్లో భాగంగా కాంగ్రెస్ వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఎలాంటి కీలక పాత్ర అప్పగించనున్నారనే దానిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. దీనిపై పార్టీ త్వరలోనే కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అంతర్గత చర్యల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోందని, పార్టీ ఉపాధ్యక్ష పదవికి ప్రియాంకను ప్రమోట్ చేసే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ఏపీలో సుపరిపాలన

# అందిస్తాం

- సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు.
- స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన కోసం తాము కృషి చేస్తున్నామని అన్నారు.
- ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు.




గుంటూరు: చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. గత వైసీపీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఐదేళ్లు వైసీపీ పాలనలో భయానక పరిస్థితులు ఉన్నాయని సీఎం చంద్రబాబు ఆరోపించారు. గత ఎన్నికల్లో 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. నష్టపోయిన ఏపీని పునర్ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఏపీలో సుపరిపాలన అందిస్తున్నాం.. పేదలకు అండగా నిలిచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) గుంటూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లాలోని పొన్నెకల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మిగతా..2లో

## కంచ గచ్చిబౌలి భూములపై

# స్పందించిన ప్రధాని మోదీ..

- హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు.
- ప్రకృతిని నాశనం చేస్తూ, వన్యప్రాణులకు హానీ చేయడం ఇదే కాంగ్రెస్ పాలనగా మారిందని మండిపడ్డారు.
- గ్యారంటీల పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఫైర్!**




హైదరాబాద్ : హైదరాబాద్‌లోని కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ప్రకృతిని నాశనం చేస్తూ, వన్యప్రాణులకు హానీ చేయడం ఇదే కాంగ్రెస్ పాలనగా మారిందని మండిపడ్డారు. హరియాణాలోని యమునా నగర్‌లో 800 మెగావాట్ల అధునాతన థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఆయన సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. మిగతా..2లో

## ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్..

# కేటీఆర్ ఫైర్




- సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఎస్సీ, ఎస్టీలను రేవంత్ మోసం చేశారని ఆరోపించారు.
- దళిత బంధు ఇవ్వడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్

## అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన

# మళ్లీ ప్రారంభిస్తా: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వివరించారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారని అన్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నానని సీఎం తెలిపారు. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయని అలానే రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వివరించారు. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అలానే వారికి 8 లక్షల ఎకరాలను టీడీపీ ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయం 2019-24 మధ్య చూశాను. చివరకు నేను కూడా బయటకు రాలేని పరిస్థితి గత నాయకులు కల్పించారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కింద చెట్లను నరికివేశారు. ప్రజల అభిమానంతో టీడీపీ తరఫున 94 శాతం అభ్యర్థులు గెలిచారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమం ఇస్తున్న ప్రభుత్వం మాది. రాజ్యాంగం ఒక పుస్తకం కాదు పవిత్ర గ్రంథం. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అంబేడ్కర్ దశ దిశ చూపించారు. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషిచేస్తున్నాము.- చంద్రబాబు, సీఎం అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై

# స్పందించిన ప్రధాని మోదీ..

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. 2014 కంటే ముందు కాంగ్రెస్ పాలనను మనం అస్సలు మరిచిపోకూడదని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశం మొత్తాన్ని అంధకారంలోకి నెట్టేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికీ అవే పరిస్థితులు ఉన్నాయని మండిపడ్డారు. రాజకీయాలు అనేవి తమకు అధికారం కోసం కాదని.. ప్రజలకు సేవ చేయడానికి ఒక మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వానికి అలా కాదని అన్నారు. ఒకసారి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను గమనిస్తే ఆ విషయం స్పష్టమవుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే అన్ని పనులు నిలిచిపోయాయని తెలిపారు. కర్ణాటకలో అయితే ప్రతిదీ ఖరీదైనదిగా మారిపోయిందని అన్నారు. అవినీతిలో కర్ణాటకను దేశంలోనే నంబర్‌వన్‌గా మార్చారని ఆరోపించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సన్నిహితులే స్వయంగా చెబుతున్నారని తెలిపారు. ఇక గ్యారంటీలో పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. హామీల అమలును వదిలేసి, అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉందని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే, వాళ్లు అటవీ సంపదను సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో ఉన్నది అంబేద్కర్ రాజ్యాంగమా?

# రేవంత్ రాజ్యాంగమా?

మొదటి పేజీ తరువాయి

దళితుల బట్టలు విప్పి అరెస్టు చేసేంత ధైర్యం పోలీసులకు ఎవరిచ్చారు ? ఎవరి దన్ను చూసుకొని పోలీసులు విర్రవీగుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో అమలవుతున్నది అంబేద్కర్ రాజ్యాంగమా.. అనుముల రేవంత్ రెడ్డి రాజ్యాంగమా అని ప్రశ్నించారు. ? దళితులను అవమానించడమే ప్రజా పాలనా అని నిలదీశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో దళితులపై పోలీసుల దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. బట్టలు విప్పి మరి దళితులను అరెస్టు చేసిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం ఇదేనా అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పోలీసులు అరెస్టు చేసిన నలుగురు దళితుల జాడ ఎక్కడ? వారిని ఎక్కడ నిర్బంధించారని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యమా? ఆటవిక రాజ్యమా అని మండిపడ్డారు. లింగంపేటలో అరెస్టు చేసిన ముదాం సాయిలు, మోతే భూపతి, నెల్లూరి గంగాధర్, పరిమళ రాజు, మూస పూర్ వివేకానంద్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రియాంక గాంధీకి పదోన్నతి..కాంగ్రెస్ కసరత్తు

బాబాసాహెబ్‌కు అప్పుడూ ఇప్పుడూ కూడా వాళ్లే శత్రువులు: ఖర్గే

మొదటి పేజీ తరువాయి

ప్రియాంక గాంధీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ నిర్దిష్ట బాధ్యతలు లేవు. అయితే ఇటీవల జిల్లా అధ్యక్షులకు పార్టీలో కీలక పాత్ర ఉంటుందని ఖర్గే ప్రకటించారు. ఇందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించడం వెనుక ప్రియాంక గాంధీ కీలక పాత్ర పోషించారు. జిల్లా అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ కీలక అధికారాలు అప్పగించాలని నిర్ణయం గుజరాత్‌తోనే ప్రారంభిస్తోంది. జిల్లా స్థాయి నేతలకు అధికారుల ఇవ్వడం ద్వారా పార్టీ అట్టడుగు స్థాయి నుంచి బలపడుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ ప్రాజెక్టు గుజరాత్‌లో విజయవంతమైతే ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించాలనే ఆలోచన పార్టీ అధిష్ఠానం ఉంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రియాంకకు కీలక బాధ్యతలు అప్పగించడంతో పాటు విస్తృతమైన సంస్థాగత మార్పులపై అధిష్ఠానం ముమ్మర కసరత్తు చేస్తోంది. పార్టీ అంతర్గత వ్యవస్థ, నిర్వహణా సామర్థ్యాన్ని పెంచుకోవాలని, తద్వారా పార్టీ మరింత సమర్థవంతంగా పనిచేసి భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతుందని అధిష్ఠానం భావస్తోంది. ప్రియాంక గాంధీకి ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోనప్పటికీ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం చేయడంలో ప్రియాంక కీలకంగా వ్యవహరించనున్నట్టు చెబుతున్నారు.

# తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ పెట్టిన భిక్ష

తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు మనమందరం నిలబడి ఉన్నామంటే అది కేవలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భిక్ష అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఖైరతాబాద్‌లోని బడా గణేశ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ప్రాంతం జనాభా తక్కువగా ఉన్నా ఆ ప్రాంత ప్రజల కోరిక న్యాయబద్ధమైతే చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు ఆ రాష్ట్ర అసెంబ్లీతో పని లేకుండా పార్లమెంట్ లో బిల్లు పాస్ అయితే రాష్ట్రం ఏర్పాటు చేయొచ్చని ఆయన ఆర్టికల్ -3లో పొందు పరిచారని గుర్తు చేశారు. అంబేద్కర్ పొందుపరిచిన ఆ క్లాజు లేకుండా ఏ నాటికి కూడా ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా వేరుకాకుండేనని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమైన కొద్దికాలానికే దేశంలోనే నంబర్ వన్ గా నిలబడ్డామని తెలిపారు. ఆయన స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములం అవుదామని పిలుపునిచ్చారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసుకున్నామని.. ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ ను అతిథిగా పిలిచి ఆ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ రోజు ఓబీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయంటే అందుకు కారణం బీపీ మండల్ అని, ఆయన మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ ఈ రోజు మన కార్యక్రమంలో అతిథిగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు.

అంబేద్కర్ ది ఉక్కు సంకల్పం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ది ఉక్కు సంకల్పమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆయనను ఎన్ని కష్టాలకు గురి చేసినా వెనక్కి తగ్గలేదని.. విదేశాలకు వెళ్లి ఉన్నత ఉద్యోగం చేస్తూ వివక్ష లేకుండా మహారాజులా బతికే అవకాశమున్నా వెళ్లలేదన్నారు. తాను ఒక్కడిని పక్కకు జరిగితే తన జాతి ప్రజలపై జరుగుతోన్న వివక్ష, అణచివేత కొనసాగుతూనే ఉంటుందని.. వాటిని తొలగించాలన్న ఉక్కు సంకల్పంతో పని చేసిన మహనీయుడు ఆయన అని కొనియాడారు. అంబేద్కర్ ఒక్క దళితులకు మాత్రమే దేవుడు కాదని ఓబీసీలు, మహిళల హక్కుల కోసం పాటు పడ్డ మహావ్యక్తి అన్నారు. మానవ హక్కుల కోసం పోరాడిన గొప్ప మనిషి అన్నారు. భారత రాజ్యాంగం రాసే క్రమంలో ఆయన గురించి అనేక మంది అనేక రకాలుగా మాట్లాడారని.. ఆ రోజు మన దేశంలో అంబేద్కర్ కన్నా ఎక్కువ చదువుకున్న, లోకజ్ఞానం, ప్రపంచ జ్ఞానం తెలిపిన వ్యక్తి ఇంకొకరు లేకుండేనని గుర్తు చేశారు. అందుకే ఆయనకు డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అవకాశం ఇచ్చారని.. దానికి ఆయన న్యాయం చేసి ప్రపంచంలోనే లోతైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని తెలిపారు.

కవితతో బీపీ మండల మనవడి భేటీ

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో మండల్ కమిషన్ చైర్మన్ బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ యాదవ్ మండల్ భేటీ అయ్యారు. సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని కవిత నివాసంలో ఆమెతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. బీసీ ఉద్యమంపై ఇద్దరు చర్చించారు. బీసీల కోసం కవిత చేస్తున్న కృషిని సూరజ్ మండల్ కొనియాడారు. కవిత పోరాటానికి ఆయన మద్దతు ప్రకటించారు. చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన కృషిని అభినందించారు. అనంతరం సూరజ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత జీవేకే ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# రైతులకు బిగ్ అలర్ట్.. ఏపీలో వానలు.. వరుసగా మూడు రోజులు

మొదటి పేజీ తరువాయి

కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు పడనుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని అమరావతి వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పశ్చిమ రాజస్థాన్ నుంచి తూర్పు రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, మరాఠ్వాడ, అంతర్గత కర్ణటాక, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఇది ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాలలో ఉన్న అపరిత ఆవర్తనం నుంచి దక్షిణ తీర ప్రాంతం ఒడిశా వరకు ఛత్తీస్‌గఢ్ మీదుగా సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. అలాగే నిన్నటి నుంచి కోస్తా ఆంధ్ర మధ్య ప్రాంతాలు, యానం, పరిసన ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీన పడింది. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

### కుమారుడి పేరుపై అన్నా కొణిదెల భారీ విరాళం

### ఏయే ప్రాంతాల్లో వాతావరణం ఎలా ఉండబోతుందంటే..

ఉత్తర కోస్తాంధ్రప్రదేశ్: నేటి నుంచి మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఈరోజు 40 -50 కి.మీ, రేపు 30-40 కి.మీ, ఎల్లుండి 30-40 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్: ఇక్కడ కూడా ఈరోజు (సోమవారం) నుంచి రెండు రోజుల పాటు తేలికపాటి వర్షాలు పడనున్నాయి. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులతో కూడి బలమైన ఈదురు గాలులు వచే ఛాన్స్ ఉంది. ఈదురు గాలులు నేడు గంటకు 40 -50 కి.మీ, రేపు (ఏప్రిల్ 15) గంటకు 30-40 కి.మీ, ఎల్లుండి (ఏప్రిల్ 16)న గంటకు 30-40 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. రాయలసీమ: ఈ ప్రాంతంలో కూడా రానున్న మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి నెలకొననుందని వాతావరణ శాఖ వెల్లడించింది. నేడు (సోమవారం), రేపు (మంగళవారం), ఎల్లుండి (బుధవారం) మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు పడనున్నాయి. పలు చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడనున్నాయి. అలాగే ఈ మూడు రోజులు గంటకు 30-40 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## అంబేద్కర్ అభయహస్తం అమలు చేసేదెప్పుడు?..

# దళితులకు 12 లక్షలు ఇచ్చేదెప్పుడు?: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చారన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టుగా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాటు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం



జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. అంబేద్కర్‌ను అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదువుకోవడానికి బరోడా మహారాజ్ ఆశీర్వదించి పంపారు. బరోడా మహారాజ్ ఒక అంబేద్కర్‌కు దీవెన ఇచ్చారు. కానీ మన ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు వస్తయా, ఇయ్యకపోతే సీట్లు వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబంధు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్ర్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలి. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోదీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

# ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్.. కేటీఆర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలు పెడితే తుఫాన్ వాతావరణంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఇంటికి త్వరగా పంపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్‌కు కేటీఆర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ఆటో వాళ్ల దగ్గర నుంచి అంతరిక్షం వరకు ఎన్నికలొస్తే.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. రేవంత్ చెబితే నమ్మరు కాబట్టే.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పిలిచి కాంగ్రెస్ ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిందని తెలిపారు. దళితబంధు కింద ఇస్తామన్న రూ. 12లక్షలపై ఖర్గే, రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటుపై స్పీకర్ తీరు సరైనది కాదన్నారు. ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 28శాతం వాటా ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని తెలిపారు. దళితబంధుతో బీఆర్ఎస్‌కు నష్టం జరిగిన మాట వాస్తవమని



చెప్పారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని.. కానీ దళితబంధు పథకం దేశానికే ఆదర్శమని తెలిపారు. ఖలేజా ఉన్న నాయకుడు కాబట్టే.. కేసీఆర్ దళితబంధు లాంటి పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. రూ.12లక్షలు కాదు కదా.. రూ.12లు కూడా ఇవ్వరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి దొంగ అని షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ దళితజాతికి మాత్రమే నాయకుడు కాదు. గాంధీ, నెహ్రూకు ధీటైన నాయకుడు అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీజేపీ.. కేంద్రంలో ఎవరున్నా.. గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్ షా కామెంట్స్ దారుణమని చెప్పారు. మతం మతం అంటూ బీజేపీ దేశంలో విద్వేశాలు రెచ్చగొడుతుందని ఆరోపించారు. రైతుకు కరెంటు, రుణమాఫీ లాంటివి ఇస్తే.. మోదీ, బీజేపీకి నచ్చదని అన్నారు. దోపిడీ దారులకు వేల కోట్లు మాఫీ చేయటానికి బీజేపీ వెనుకాడదని ఆరోపించారు. డీ లిమిటేషన్‌తో దక్షిణాది గొంతు కోస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అంబేద్కర్ ముందు చూపుతోనే

### చిన్న రాష్ట్రాలు:హరీశ్‌రావు

సంగారెడ్డి జిల్లా: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజలే ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందంటే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ 3తోనే సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.అంబేద్కర్ అందరివాడని... తెలంగాణకు మరింత దగ్గరివారని తెలిపారు. దేశంలో ఏ సచివాలయానికి లేని అంబేద్కర్ పేరును తెలంగాణా సచివాలయానికి కేసీఆర్ ప్రభుత్వంలో పెట్టామని చెప్పారు. అంబేద్కర్ ముందు చూపుతోనే చిన్న రాష్ట్రాలు ఏర్పడుతున్నాయని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు.

# ఏపీలో సుపరిపాలన అందిస్తాం

మొదటి పేజీ తరువాయి

అందరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. 2019-24 మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలని సూచించారు. అప్పుడే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు. మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ



గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. అందుకే పీ4 కార్యక్రమం మొదలు పెట్టామని అన్నారు. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు. చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మన దేశంలో మౌలిక వసతులు చాలా వచ్చాయన్నారు. అందుకే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చామని గుర్తుచేశారు. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పని చేస్తున్నామని అన్నారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# అంబేడ్కర్ తాత్వికతకు ఆనాటి కవితాభాష్యం

జాతీయోద్యమం, తదనంతర వామపక్ష, విప్లవోద్యమాల నేపథ్యంలో వెలువడిన కవిత్వంలో మహాత్మా గాంధీ, కారల్ మార్క్స్, లెనిన్, మావోల ప్రభావం ప్రగాఢంగా కనిపిస్తుంది. ఈ దిశగా కొంత పరిశోధన జరిగింది. ఆధునిక సాహిత్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ప్రభావం గురించి సమగ్ర చర్చ జరగాల్సిన అవసరముంది. సమకాలీన సంక్లిష్ట సందర్భానికి ఈ చర్చ దారిదీపంలా వెలుగునిస్తుంది. రాజ్యాంగ నైతికత దిశగా సృజనకారులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఆది ఆంధ్ర ఉద్యమం నుండి ఈనాటి దళిత ఉద్యమం వరకూ వెలువడిన వందేళ్ల సాహిత్యంలో అంబేడ్కర్ స్ఫూర్తిని విశ్లేషిస్తేనే తెలుగు విమర్శ పరిపుష్టమవుతుంది. కుసుమ ధర్మన్న నుండి ఈనాటి దళిత కవుల వరకూ ఎంతోమంది అంబేడ్కర్ ఆశయాలను సముచితంగా కవిత్వీకరించారు. అంబేడ్కర్ తాత్వికతను శ్వాసగా ఏకైక ధ్యాసగా భావించి ప్రభావశీలమైన కవిత్వం, పాటలు రాసిన ప్రజాకవి రావూరి ఏకాంబరం. నిబద్ధుడైన 'భీమ' కావ్యకర్తగా కార్యకర్తగా అణగారిన వర్గాల్లో ఏకాంబరం అనంత చైతన్యాన్ని కలిగించాడు. అంబేడ్కర్ సిద్ధాంతాన్ని 'సిరానిష్టం' చేసుకొన్న ప్రజాకవి రావూరి ఏకాంబరం, కృష్ణా జిల్లా పామర్రు సమీపంలోని నల్లకుంట గ్రామంలో 1924 సెప్టెంబర్ 24న జన్మించాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. మాల సామాజిక వర్గానికి చెందిన కుటుంబంలో పుట్టిన ఏకాంబరం ఎంతో కష్టపడి కాకినాడ పిఆర్ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన పౌర సంబంధాల అధికారిగా 20ఏళ్ళ సేవలందించాడు. గన్నవరం శాసన సభ్యుడిగా షెడ్యూల్ కాస్ట్ పెడరేషన్ పార్టీ నుండి పుచ్చలపల్లి సుందరయ్యపై పోటీ చేసి ఓడిపోయాడు. అంబేడ్కర్ అడుగుజాడల్లో మడమ తిప్పకుండాసాగిపోయిన ఈ ధన్యజీవి 2001 ఏప్రిల్ 21న తుది శ్వాస విడిచాడు. విజయవాడ, గుడివాడ ప్రాంతాల్లో 1944లో జరిగిన బహిరంగ సభల్లో అంబేడ్కర్ ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోకి అనువాదం చేసిన ఏకాంబరం, ఆ మహా నాయకుని దృష్టిని ఆకర్షించాడు. ఈ సందర్భంలోనే ఏకాంబరం రాసిన "డాక్టరో అంబేడ్కరా! నీ నాయకత్వం లోకమెల్లను మేలు కొల్పెను" అనే పాట ఉభయ గోదావరి జిల్లాల్లో 'భీమ' మంత్రమై మారుమోగింది. "ఇంత పెద్ద విశాలదేశము/ సెంటు భూమి మాకు లేదు/ కసవు గుంటలే కాపురాలు/ జోరుగా పెనుగాలి వీచెను/ బోరుమని జడివాన కురిసెను/ కూలి నాలి జనాళి కొంపలు/ కూలిపోతే కష్టమెవరికి/ మాలవాడని మాదిగోడని మారు పేరు చండాలుడాయని/ మాల మాదిగ లేకమైతే మారిపోదా కాలచక్రం" అంటూ లయాన్వితంగా సాగే ఈ పాటకు నేటికీ ప్రాసంగికత ఉంది. చోడగిరి చంద్రరావు వందలాది సభల్లో ఈ పాటను ఆలపించి, ప్రజలను ఉర్రూతలూగించాడు. ఈ పాట విని అంబేడ్కర్ ఆనంద పరవశుడై కన్నీరు పెట్టుకున్నాడని పొనుగుమట్ల విష్ణుమూర్తి తన పరిశోధనా గ్రంథంలో రాశాడు. రావూరి ఏకాంబరం ఆశు కవి. ప్రజాసమూహంలో పర్యటించే క్రమంలో సందర్భానుసారంగా ఆశువుగా, భావగర్భితంగా ఎన్నో పద్యాలు, పాటలు ఆలపించేవాడు. 1944 నుండి 1980 వరకూ ఏకాంబరం ఎన్నో పద్యాలు, పాటలు రాశాడు. వీటిలో చాలావరకు పత్రికల్లో ప్రచురితం కాకపోయినప్పటికీ పాత తరం అంబేడ్కరీయుల గుండె గొంతుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. 1984లో రావూరి ఏకాంబరం సాహితీ ప్రచురణ కమిటీ ఏర్పడి ఆయన పద్యాల్లో కొన్నింటిని సేకరించి 'అంబేడ్కరో సమర సింహ' పేరుతో పద్యకవితల సంకలనాన్ని ప్రచురించారు. 46 పద్య కవితలున్న ఈ సంకలనం ఎంతో విలువైనది. జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య, బొజ్జతారకం విశ్లేషణాత్మకమైన ముందు మాటలు రాశారు. ఆంధ్ర ప్రాంతంలో అంబేడ్కర్ పర్యటించడానికి మూలకారకుడైన నందనార్ హరికి ఈ గ్రంథాన్ని అంకితం చేశాడు కవి. అంబేడ్కర్ ఔన్నత్యాన్ని, ఆయన బహుముఖీన ఉద్యమ కార్యాచరణ ఆవశ్యకతను, దేశ పునర్నిర్మాణానికి అవసరమైన సాంస్కృతిక విలువలను ఈ కావ్యం ద్వారా ఏకాంబరం చాటిచెప్పాడు. "నీ మహోజ్వల నిరుపమ నిర్విరామ/ సర్వతోముఖ విప్లవ సమర జ్వాల/ సమతకు పునాది వేసెను భీమ రాయ! భావ విప్లవ సామ్రాజ్య సార్వ భౌమ" అంటూ, నాలుగు దశాబ్దాల పాటు సాగిన అపూర్వమైన అంబేడ్కర్ పోరాటాన్ని నాలుగు పాదాల్లో ఏకాంబరం సముచితంగా పద్యీకరించాడు. "దేశభక్తుడెవడొ, దేశద్రోహియెవడొ/ గతచరిత్ర తవ్వి కథలు చెప్పి" పాలకులకు అంబేడ్కర్ దిక్సూచిగా నిలిచాడని ఈ కవి నిర్ధారించాడు. కులం, మతం, సంస్కృతి, భగవద్గీత, ప్రజాస్వామ్యం, బ్రాహ్మణవాదం, ప్రతిభ, గాంధీతత్త్వం, రిజర్వేషన్లు, కులాంతర వివాహాలు తదితర అంశాలను అంబేడ్కర్ ఆలోచనల వెలుగుల్లో ఈ కవి నిర్వచించాడు. వాటి చుట్టూ రాజకీయ రహస్యాలను బట్టబయలు చేశాడు. ఈ పద్య కవితా సంపుటి అంబేడ్కర్ తాత్వికతకు ఒక సాహిత్య మేనిఫెస్టోలాగా, రావూరి ఏకాంబరం నిశిత విమర్శనా శక్తికి అక్షర దర్పణంలా కనిపిస్తుంది. నిష్ఠురమైన నిజాలను, కఠినమైన వాస్తవాలను, ఆచరణ యోగ్యమైన సామాజిక సత్యాలను తన పద్యాల ద్వారా కవి తేటతెల్లం చేశాడు. "బోధిసత్వుపైన పోటీగా బ్రాహ్మణుల్/ మాంస భక్షణమును మానివేసి/ మాంసభక్షకులని" (గో మాంస భక్షణ) అంటరాని ప్రజలను వెలివేశారని బౌద్ధానికి వ్యతి రేకంగా రగిలిన అలనాటి కుహనావ్యూహాలను కవి తెలియ పరిచాడు. 'పీడిత జననేత భీమరాయ!', 'భీమరాయ అంబేడ్కరో సమరసింహ!' లాంటి మకుటాలతో శతక శైలిలో ఏకాంబరం ఈ కావ్యాన్ని రచించాడు. 'విశ్వకళ్యాణదాయక', 'విప్లవాలరేడ', 'దళిత సాహితీ విధాత', 'నవ్య బౌద్ధధర్మ కావ్యశిల్పి' లాంటి

# గుబాళిస్తున్న తెలంగాణ పల్లె పదం



1980వ దశకంలో 'ప్రతిఘటన' అనే సినిమా విడుదలైంది. విజయశాంతి అద్భుత నటనతో పాటు కోట శ్రీనివాసరావు విలనిజం, తెలంగాణ భాషలో ఆయన చెప్పే డైలాగులు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా సూపర్ హిట్ అయింది. కానీ, ఆ తర్వాత తెలంగాణ మాండలికానికి దుర్గతి పట్టింది. అనేక తెలుగు సినిమాల్లో విలన్లకు మాత్రమే తెలంగాణ మాండలికాన్ని పరిమితం చేసి, అది కూడా కృత్రిమమైన యాసతో పలికించడం పరిపాటి అయ్యింది. అత్యంత పురాతన వారసత్వం కలిగిన తెలంగాణ మాండలికాన్ని తద్వారా అపహాస్యం చేశారు. ఆ కాలంలో ఆ చిత్రాలను చూసిన ఆంధ్రా సోదరులు తెలంగాణ అంతా ఇలానే మాట్లాడుకుంటారని అనుకునేవారు. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాత తెలంగాణ సాహితీవేత్తల రచనలు తెలంగాణ మాండలికాన్ని తిరిగి నిలబెట్టాయి. ఆ ఉద్యమాల్లో తెలంగాణ పల్లె పదం జీవనది అయ్యి ప్రవహించింది. గద్దర్, గోరేటి వెంకన్న, అందెశ్రీ, దేశపతి శ్రీనివాస్ ఇంకా అనేకమంది యువసాహితీవేత్తల పల్లె పదం ఉద్యమగానమై నిలిచింది. వారిచ్చిన స్ఫూర్తి కావచ్చు, నేడు యూట్యూబ్‌లో ప్రపంచంలో అత్యధికంగా వీక్షించిన పాటలలో 'రాను బొంబైకి రాను..' అనే తెలంగాణ జానపద పాట ఐదో స్థానంలో నిలిచింది. రాము రాథోడ్, ప్రభ ఆలపించిన ఈ పాట యూట్యూబ్‌లో వైరల్ అవుతున్నది. పాలమూరు వాసి అయిన రాము ఈ పాటను రాశారు. ఒకప్పుడు వెక్కిరించిన భాషకు నేడు యావత్ ప్రపంచం పట్టం కట్టిందనడానికి ఈ పాటే ఓ నిదర్శనం. ఈ పాటలో హంగులు, ఆర్భాటాలు లేవు. పాండిత్య ప్రకర్ష లేదు. గ్రామీణ తెలంగాణ పదాలలో ఇద్దరు తెలంగాణ ప్రాంత ప్రేమికుల మధ్య సంభాషణగా సాగిపోతుంది. ఈ పాట ఎంత ప్రాచుర్యం పొందిందంటే దీనిపై చేసిన రీల్స్‌కు లక్షల్లో వ్యూస్ వస్తున్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ పాటలకు డాన్స్ వేసి విశేష ప్రాచుర్యం పొందిన టాంజానియా దేశస్థుడు కిల్‌పాల్, జపాన్ మహిళలూ ఈ పాటపై నృత్యం చేస్తున్నారు. ఈ పాటలో ఇద్దరు ప్రేమికుల మధ్య సరస సంభాషణలు, తెలుగు గ్రామీణ పదాలు భాషాప్రాంత భేదాలు లేకుండా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ పల్లె పదం ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ఈ పాటలో ప్రియుడు తన ప్రియురాలిని నికార్సైన తెలంగాణ పదాలతో 'అద్దాల మేడలున్నయే.. మేడల్లో మంచి చీరలుఉన్నయే.. చీరంచు రైకలున్నయి.. కొనిపిస్తా నాతో బొంబాయి రాయే..' అని అంటాడు. ఇక్కడ తెలంగాణ పదాల నిగారింపు 'రైకా', 'చీరంచు' లాంటి మాటలు వాడారు. 'సాలు అయ్యా సాలు', 'సాలు నీ ఝూటా మాటలు', 'సాలు నీ కుర్ర కోతలు' అని ప్రియురాలు చెప్పే పదాలతో తెలంగాణ జాణతనం ఒక మెరుపు మెరిసింది. గ్రామీణ తెలంగాణలో 'సాలు తీయ్', ఝూటా , 'కోతలు' అనే పదాలు విరివిగా వాడతారు. 'పిల్లా' అని ప్రియుడు చిలిపిగా పిలిస్తే 'పోలగా' అని ఆమె గడుసుగా సమాధానం ఇస్తుంది. ఇది తెలంగాణ ఆత్మీయ, అమాయక సంభాషణకు అద్దం పడుతున్నది. 'నేను బొంబాయికి రాను ఆగం గాను..' అని అమ్మాయి అంటుంది. ఇక్కడ 'ఆగం' అనే అచ్చ తెలుగు పదాన్ని ఉపయోగించుకున్నాడు రచయిత. ఈనాటికి తెలంగాణలో 'ఆగం' అనే మాటకు ఔచిత్యం ఉంది. రచయిత పాలమూరు వాడు కాబట్టి తన యాస, భాషకు పట్టం కట్టాడు. ప్రియురాలిని 'పాలమూరి పంచవన్నెవే', 'పైస కట్నం నేనొల్లనంటినే' అని అంటాడు. పాలమూరు జిల్లాకు పరిమితమైన 'వల్లను' అనే మాటను అందంగా వాడుకున్నాడు. కొం చెం గ్రాంథికం అయిన ప్రాణం అనే పదం కాక 'పానం' అనే అచ్చ తెలంగాణ పదాన్ని వా డుకున్నాడు. అచ్చ తెలంగాణ పదాల శబ్దం వినసొంపుగా ఉంటుంది. ముఖ్యంగా 'శారద కాంద్ర' పాటలలో తెలంగాణ శబ్ద సౌందర్యం ప్రకాశిస్తుంది. అదే కాకుండా 'గంగిరెద్దుల' వాళ్లు పలికే తెలంగాణ అలతి పదాలు గాఢమైన ఆధ్యాత్మిక అనుభూతితో పాటు శబ్దనుడికార ధ్వని ఆస్వాదింపజేస్తాయి. పశు వులను 'జీవాలు' అని, చనిపోవడాన్ని 'జరిగిపోవడం' అనే తాత్విక పదాలు తెలంగాణ పదకోశంలో ఉన్నాయి. తెలంగాణ భాష ప్రాచీన తెలుగు సాహిత్య పదాలు నిలుపుకొన్నదని భాషా శాస్త్రవేత్తలు ఏనాడో అంగీకరించారు. ఇప్పుడు వాడుతున్న 'అన్నం' అనే పదం సంస్కృత పదం. 'బువ్వ' అనేది అచ్చ తెలుగు పదం. అలాగే పెయ్యి (శరీరం), మొగులు (మబ్బులు), గొల్లెం, కొలువు.. ఇవి నన్నయతో పాటు అనేకమంది ప్రాచీన కవులు వాడిన పదాలు. భౌగోళికంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాకముందు సినారె, దాశరథుల వారసత్వం ఉన్నప్పటికీ తెలంగాణ కవులు ఈ పదాలను వాడటానికి సంశయించేవారు. కానీ అనతికాలంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాటలకు అచ్చ తెలంగాణ పదాలు ప్రాణం పోశాయి. ఈ మాండలికంలో అలవోకగా చేరిన ఉర్దూ పదాలు కూడా అందంగా ఒదిగిపోయాయి. ఈ పరంపరలో తెలంగాణ యాసతో బిత్తిరి సత్తి, పల్లె రాములు, సదానందం, కొమరం వంటి వారు తమ ప్రతిభతో మరింత వన్నెతెచ్చారు. పత్రికారంగంలో 'నమస్తే తెలంగాణ' పత్రిక తెలంగాణ భాషకు పట్టం కట్టి తన వంతు కృషి చేసింది. ఈ నేపథ్యంలోనే చాలామంది ఔత్సాహిక గాయకులు తెలంగాణ భాషా సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తూ రాసిన అనేక పాటలు సామాజిక మాధ్యమాల్లో కొత్త హుషారును తీసుకువచ్చాయి. అంతకుముందు మంగ్లీ, కనకవ్వ, మధుప్రియ పాటలు విశేషంగా ఆకర్షిస్తే.. జానపద గాయని రచించి పాడిన 'ఓ పిల్లగా వెంకటేశా..' పెను సంచలనం సృష్టించింది. 'నేను రాను బొంబాయి' పాట కంటే ముందు ఈ పాట యూట్యూబ్‌ను ఒక ఊపు ఊపింది. ఇటీవల జానపద గాయని మల్లమ్మ పాడిన 'ఎర్ర ఎర్రని రుమాలు గట్టి..' పాట సంచలనం సృష్టించింది. ఈ పాటను రాజేంద్ర కొండా రచించారు. ఇలా పల్లె పాటలకు పట్టగట్టడం జానపద గాయకులకు స్ఫూర్తిదాయకం. మన పొరుగు దేశమైన పాకిస్థాన్‌లో 'కోక్' స్టూడియో నుంచి వచ్చిన 'పసూరి' అనే పాట ప్రపంచవ్యాప్తంగా జనాదరణ పొందినప్పుడు.. భారత్ నుంచి కూడా అటువంటి పాట ఒకటి వస్తే బాగుండు అని అనుకున్న దశలో మన తెలంగాణ జానపద పాట ఆ లోటును తీర్చింది. ఏ భాష అయినా తక్కువ, ఎక్కువ అని ఉండవు. ప్రతి భాషలో ఒక తెలియని సొగసు ఉంటుంది. కృత్రిమత్వం లేకుండా భాషలో నుడికారాన్ని ప్రదర్శిస్తే ప్రతి భాష, యాస అందంగా ఉంటాయి. మనసును దోచుకుంటాయి. ఇప్పుడు తెలంగాణ జానపదం విశ్వవ్యాప్తమైంది. వెక్కిరించిన చోట తిరిగి గౌరవంగా తలెత్తుకుంది. భాషాభిమానులందరూ తెలంగాణ నుడికార సౌందర్యానికి జేజేలు పలుకుతుంటే ఆ నుడికారం కాళోజీ ఆత్మకు నేడు ప్రణమిల్లుతున్నది.

# నెరుసు పూసుకున్న మెరుపులాంటి విమర్శ




'నెరుసు' అనగా 'పలుగురాళ్ల పొడి' అని నిఘంటువు అర్థం. రైతులు మొలక చల్లడానికి ముందు అలుకుడు బోనం చేసి, పలుగురాళ్లను ఏరుకొచ్చి, శుభ్రంగా కడిగి, పసుపుతో పుదిచ్చి, కుంకుమబొట్లు పెట్టి, కొబ్బరికాయను కొట్టి సేద్యాన్ని పండుగగా మొదలుపెడతారు. ఇది అచ్చమైన ప్రాకృతిక స్థానిక ఆధ్యాత్మికత. డాక్టర్ తండు కృష్ణకౌండిన్య రాసిన 'నెరుసు' విమర్శవ్యాసాల సంపుటిలో బహుజన దృక్ప థం, తెలంగాణ పోరాట అస్తిత్వం ప్రధానంగా కనిపిస్తాయి. బహుజన సాహిత్యానికి నెరుసు పూసి పదునుపెట్టిన మెరుపు వ్యాసాలు ఇందులో ఉన్నాయి. నెరుసు శీర్షికలో గొప్ప బహుజన తాత్వికత, స్ఫూర్తి ఉన్నాయి. గీతకత్తిని పదును పెట్టడానికి గౌడు బొడ్లో నెరుసు బద్ద లేదా చిడతబద్ద ఉంటుంది. దీనిని కుంకుడుచెట్టు కలపతో చేస్తారు. తెల్లటి పలుగురాళ్లను ముక్కలుగా చేసి, నెరుసు బండపై మెత్తగా దంచుతారు. ఈ రాతిపొడిని నెరుసు అంటారు. తండు కృష్ణకౌండిన్య బహుజన సాహిత్యాన్ని ఇరుసుగా, శాస్త్రీయ అలంకారిక విమర్శా పద్ధతులనే నెరుసును వాడి సునిశితమైన విమర్శామొగిని చేరారు. కర్మ సిద్ధాంతం కాదు, బతుకు సిద్ధాంతం కావాలని%ొ% తలరాతలు కాదు, బతుకు రాతలు మారాలని చెప్పిన మహాత్మా జ్యోతిబా పూలేపై వనపట్ల సుబ్బయ్య రాసిన దీర్ఘకవిత 'బహుజన బావుటా'పై దీర్ఘకవితా లక్షణాలైన ఏక వస్తురూపం, సుదీర్ఘత, ప్రవాహగుణం, భాషాసారళ్యం గురించి అవసరానికి తగినట్టుగా కౌండిన్య చక్కగా విశ్లేషించారు. కవిత్వం ద్వారా ప్రకృతిని చిత్రించడంలో దిట్ట మునాసు వెంకట్ అని 'సరికొత్త కవిత్వానికి చిరునామా మెద'లో పేర్కొన్నారు. బీఎస్ రాములు, వల్లంపాటి వెంకట సుబ్బయ్య లాంటి వాళ్లస్థాయి కృషి ఈ పుస్తకంలో కనిపిస్తుంది. మేరెడ్డి యాదగిరిరెడ్డి మట్టికథకులు. ఈయన మట్టికథలు, కొలిమి, బొడ్రాయి కథల్లో పేదరికం, కరువు, మూఢ నమ్మకాలతోపాటు రచయిత అలంకారిక ప్రయోగాన్ని విశ్లేషించారు. శీలం భద్రయ్య రాసిన 'లొట్టపీసు పూలు' కథల్లోని బహుజన అస్తిత్వాన్ని రచయిత విలక్షణ పదప్రయోగాలనూ పట్టి చూపించారు. దేవులపల్లి కృష్ణమూర్తి రాసిన బయటి గుడిసెలు నవలలో మొండిజాతి జీవితాల్లో నమ్మకాలను 'అట్టడుగు వర్గాల జీవన ప్రతిబింబం' పేరుతో వ్యాసం రాశారు. విజయం శాశ్వతం కాదని, పోరాటమే శాశ్వతమనే వట్టికోట జీవితం, సాహిత్యం గురించి రాసిన వ్యాసంలో సూత్రీకరించారు. బహుజన కవితోద్యమంలో నీలగిరి సాహితీ వృక్షమందించిన సాహిత్య ఫలం పగడాల నాగేందర్ అని 'మొగురం'పై అధివిమర్శవ్యాసంలో రాశారు. నిజాం నిరంకుశత్వానికి నిలువెత్తు దర్పణం గుర్రం బుచ్చిరాములు రాసిన యక్షగానం 'వీర తెలంగాణ'. ఇందులో నవీన రచనా ప్రయోగాలైన గణపతిస్తుతి మినహాయింపు, ఇష్టదైవ ప్రార్థన నిరసన, తెలంగాణ మాండలికం, దరువులు, పాటలున్నాయని పరిశోధించి చెప్పారు. ఆత్రేయ పాటల తాత్వికుడు. మాటల మాంత్రికుడు. ఆయన సాహిత్యాన్ని వ్యక్తినిష్టం చేయకుండా, సమాజనిష్టమైన సాహిత్యాన్ని రాశారని తెలిపారు. కూరెళ్ల కవిత్వంలోని మానవతా దృక్పథం, సాగర్ల సత్తయ్య కందపద్యాలతో మానవీయ విలువలు, నందిని సిధారెడ్డి కవితా హృదయం, ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ రుబాయీల కవిత్వ విశిష్టత, సవివరంగా విశ్లేషించారు. పిల్లల కోసం వ్యవహారభాషలో కథలు రాసిన అరుదైన కథకుడు పెండెం జగదీశ్వర్ అని పేర్కొన్నారు. పెరుమాళ్ల ఆనంద్ రెక్కవిప్పిన బాల్యం పిల్లల కవితల్లో అనుభూతి, సందేశం, మానవత, ఆలోచనాత్మక కవితలను వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష నిండిన కవులు జూలూరు గౌరీశంకర్ దీర్ఘకవిత జూలూరి పథం, సుంకిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, కరీంనగర్ కవుల సంకలనం వల్లుబండ, అల్లం నారాయణ ప్రాణహిత వ్యాసాలు, సుంకర రమేష్ తెలంగాణ కవిత, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి కవితాసంకలనం ఢమరుకం. తెలంగాణ నేలలో ఆధ్యాత్మికత, తాత్వికత ఉంది. కౌండిన్య తండ్రి అచలగురువు. ఆ ప్రభావం పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞానం ఆధ్యాత్మికత వ్యాసంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇందులో కాలజ్ఞాన మార్మికతను అర్థం చేసుకోవాల్సిన తీరు, సంఘ సంస్కరణ, ఆధ్యాత్మికతను చక్కగా విశ్లేషించారు.

# నెరుసు పూసుకున్న మెరుపులాంటి విమర్శ




'నెరుసు' అనగా 'పలుగురాళ్ల పొడి' అని నిఘంటువు అర్థం. రైతులు మొలక చల్లడానికి ముందు అలుకుడు బోనం చేసి, పలుగురాళ్లను ఏరుకొచ్చి, శుభ్రంగా కడిగి, పసుపుతో పుదిచ్చి, కుంకుమబొట్లు పెట్టి, కొబ్బరికాయను కొట్టి సేద్యాన్ని పండుగగా మొదలుపెడతారు. ఇది అచ్చమైన ప్రాకృతిక స్థానిక ఆధ్యాత్మికత. డాక్టర్ తండు కృష్ణకౌండిన్య రాసిన 'నెరుసు' విమర్శవ్యాసాల సంపుటిలో బహుజన దృక్ప థం, తెలంగాణ పోరాట అస్తిత్వం ప్రధానంగా కనిపిస్తాయి. బహుజన సాహిత్యానికి నెరుసు పూసి పదునుపెట్టిన మెరుపు వ్యాసాలు ఇందులో ఉన్నాయి. నెరుసు శీర్షికలో గొప్ప బహుజన తాత్వికత, స్ఫూర్తి ఉన్నాయి. గీతకత్తిని పదును పెట్టడానికి గౌడు బొడ్లో నెరుసు బద్ద లేదా చిడతబద్ద ఉంటుంది. దీనిని కుంకుడుచెట్టు కలపతో చేస్తారు. తెల్లటి పలుగురాళ్లను ముక్కలుగా చేసి, నెరుసు బండపై మెత్తగా దంచుతారు. ఈ రాతిపొడిని నెరుసు అంటారు. తండు కృష్ణకౌండిన్య బహుజన సాహిత్యాన్ని ఇరుసుగా, శాస్త్రీయ అలంకారిక విమర్శా పద్ధతులనే నెరుసును వాడి సునిశితమైన విమర్శామొగిని చేరారు. కర్మ సిద్ధాంతం కాదు, బతుకు సిద్ధాంతం కావాలని%ొ% తలరాతలు కాదు, బతుకు రాతలు మారాలని చెప్పిన మహాత్మా జ్యోతిబా పూలేపై వనపట్ల సుబ్బయ్య రాసిన దీర్ఘకవిత 'బహుజన బావుటా'పై దీర్ఘకవితా లక్షణాలైన ఏక వస్తురూపం, సుదీర్ఘత, ప్రవాహగుణం, భాషాసారళ్యం గురించి అవసరానికి తగినట్టుగా కౌండిన్య చక్కగా విశ్లేషించారు. కవిత్వం ద్వారా ప్రకృతిని చిత్రించడంలో దిట్ట మునాసు వెంకట్ అని 'సరికొత్త కవిత్వానికి చిరునామా మెద'లో పేర్కొన్నారు. బీఎస్ రాములు, వల్లంపాటి వెంకట సుబ్బయ్య లాంటి వాళ్లస్థాయి కృషి ఈ పుస్తకంలో కనిపిస్తుంది. మేరెడ్డి యాదగిరిరెడ్డి మట్టికథకులు. ఈయన మట్టికథలు, కొలిమి, బొడ్రాయి కథల్లో పేదరికం, కరువు, మూఢ నమ్మకాలతోపాటు రచయిత అలంకారిక ప్రయోగాన్ని విశ్లేషించారు. శీలం భద్రయ్య రాసిన 'లొట్టపీసు పూలు' కథల్లోని బహుజన అస్తిత్వాన్ని రచయిత విలక్షణ పదప్రయోగాలనూ పట్టి చూపించారు. దేవులపల్లి కృష్ణమూర్తి రాసిన బయటి గుడిసెలు నవలలో మొండిజాతి జీవితాల్లో నమ్మకాలను 'అట్టడుగు వర్గాల జీవన ప్రతిబింబం' పేరుతో వ్యాసం రాశారు. విజయం శాశ్వతం కాదని, పోరాటమే శాశ్వతమనే వట్టికోట జీవితం, సాహిత్యం గురించి రాసిన వ్యాసంలో సూత్రీకరించారు. బహుజన కవితోద్యమంలో నీలగిరి సాహితీ వృక్షమందించిన సాహిత్య ఫలం పగడాల నాగేందర్ అని 'మొగురం'పై అధివిమర్శవ్యాసంలో రాశారు. నిజాం నిరంకుశత్వానికి నిలువెత్తు దర్పణం గుర్రం బుచ్చిరాములు రాసిన యక్షగానం 'వీర తెలంగాణ'. ఇందులో నవీన రచనా ప్రయోగాలైన గణపతిస్తుతి మినహాయింపు, ఇష్టదైవ ప్రార్థన నిరసన, తెలంగాణ మాండలికం, దరువులు, పాటలున్నాయని పరిశోధించి చెప్పారు. ఆత్రేయ పాటల తాత్వికుడు. మాటల మాంత్రికుడు. ఆయన సాహిత్యాన్ని వ్యక్తినిష్టం చేయకుండా, సమాజనిష్టమైన సాహిత్యాన్ని రాశారని తెలిపారు. కూరెళ్ల కవిత్వంలోని మానవతా దృక్పథం, సాగర్ల సత్తయ్య కందపద్యాలతో మానవీయ విలువలు, నందిని సిధారెడ్డి కవితా హృదయం, ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ రుబాయీల కవిత్వ విశిష్టత, సవివరంగా విశ్లేషించారు. పిల్లల కోసం వ్యవహారభాషలో కథలు రాసిన అరుదైన కథకుడు పెండెం జగదీశ్వర్ అని పేర్కొన్నారు. పెరుమాళ్ల ఆనంద్ రెక్కవిప్పిన బాల్యం పిల్లల కవితల్లో అనుభూతి, సందేశం, మానవత, ఆలోచనాత్మక కవితలను వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష నిండిన కవులు జూలూరు గౌరీశంకర్ దీర్ఘకవిత జూలూరి పథం, సుంకిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, కరీంనగర్ కవుల సంకలనం వల్లుబండ, అల్లం నారాయణ ప్రాణహిత వ్యాసాలు, సుంకర రమేష్ తెలంగాణ కవిత, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి కవితాసంకలనం ఢమరుకం. తెలంగాణ నేలలో ఆధ్యాత్మికత, తాత్వికత ఉంది. కౌండిన్య తండ్రి అచలగురువు. ఆ ప్రభావం పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞానం ఆధ్యాత్మికత వ్యాసంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇందులో కాలజ్ఞాన మార్మికతను అర్థం చేసుకోవాల్సిన తీరు, సంఘ సంస్కరణ, ఆధ్యాత్మికతను చక్కగా విశ్లేషించారు.

## స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీడీపి శ్రేణులు



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి134వ జయంతి వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం అంబేద్కర్ సర్కిల్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపి శ్రేణులు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, అన్నింటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యం అందించండి.

### - జగమంత కుటుంబం నాది, జగనన్న ఆశయాలే నాకు ముఖ్యం

### - కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటా

### - వైసిపి నేత తెర్నేకల్ సురేందర్ రెడ్డి





కర్నూలు న్యూస్ : కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కర్నూలు బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గోనెగండ్లకు చెందిన ఉప్పర లక్ష్మి నీ వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు, వ్యవసాయ కూలి అయిన భర్త మునెప్ప తో కలిసి ..ఆ తర్వాత డాక్టర్ ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు, వైద్యానికి కావలసిన సహాయ సహకారాలు తనవంత సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు తోడుగా ఉంటానని తెలిపారు. ఏ సమయంలో కలిసిన తనకు ఫోన్ చేసిన అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కె.తిమ్మాపురం అంగన్వాడీ స్థలాన్ని ఆక్రమణ చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.....

### మండల వైసీపీ నాయకులు కె. తిమ్మాపురం బి. బజారి.



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండల పరిధిలోని కె.తిమ్మాపురం అంగన్వాడీ-2,కేంద్రం స్థలాన్ని ఆక్రమణ చేసిన టీడీపీ నాయకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని మండల వైసీపీ నాయకులు కె. తిమ్మాపురం బి. బజారి పేర్కొన్నారు.ఆదివారం వారు మీడియా తో మాట్లాడుతూ అప్పటి గ్రామ పెద్దలు కీ, శే, బిజి మాదన్న తో పాటుగా ఇంకా కొంతమంది పెద్దలు కలసి పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీ కేంద్రం ఉంటే బాగుంటుందని మంచి సదుద్దేశ్యం తో గ్రామం లో ఉన్న ఖాళీ స్థలాన్ని ఏడు సెంట్ల పదకొండు లింకులు గల స్థలాన్ని అధికారులు సమక్షంలో కేటాయించారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లో మూడు సెంట్ల నాలుగు లింకులు స్థలం లో అంగన్వాడీ భవనం ను నిర్మించామని, మిగిలిన ఖాళీ స్థలం ను పిల్లలకు ఆటస్థలం గా వదలి పెట్టామని తెలిపారు. కానీ కొంతమంది గ్రామ టీడీపీ నాయకులు అంగన్వాడీ స్థలాన్ని కూడా వదలకుండా అక్రమంగా ఆక్రమించుకొని గుడిసె వేయటానికి పూనుకున్నారని, దాంతో విషయం తెలిసిన మేము దానిని అడ్డుకున్నామని తెలిపారు. కనుక తక్షణమే ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారిణి, మండల తహశీల్దార్, జిల్లా కలెక్టర్ ఉన్నతస్థాయి అధికారులు స్పందించి కబ్జా కు గురైన అంగన్వాడీ 2 ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకుని, వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ లో అంబేద్కర్ జయంతి



పత్తికొండ :- : నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని బాబు జగ్జీవన్ రామ్ కాలనీలొ నిర్వాహకుడు ఆవుల రత్నం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రచయిత, భారతరత్న బిరుదాంకితుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రత్నం మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలన్నింటిని చదివి, భారత దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రచించాడని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలోని రాజ్యాంగం కంటే అత్యున్నతమైనదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వేలివాడల.వేలుగు.కిరణం.డా.బి.ఆర్.అంబేద్కర్.గారి. 134.వ.జయంతి.ఘనంగా.సిపియం..సిఐటియు..అద్వర్యం



శ్రీ శైలం మండలం. సునిపెంట : సిఐటియు. కార్యాలయం లో సిపియం పార్టీ. సిఐటియు. యూనియన్ అద్వర్యం లో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గారి 134.వ.జయంతి.సందర్భంగా అంబేద్కర్ పోటోకు పూలమాలలు తో సత్కరించి.నివాళులు. అర్పించారు. ఈకార్యక్రమనికీ.పార్టీ. శాఖ కార్యదర్శి. యం.మల్లికార్జున అధ్యక్షుత.వహించారు.ఈసందర్భంగా. సిపియం పార్టీ మండలకార్యదర్శి. మునిపాటి. చిన్న మారెన్న. సిఐటియు.మండల అధ్యక్షుడు. దర్శనం. నాగరాజు. మాట్లాడుతూ. అంబేద్కర్ గారు ప్రపంచ మేధావి.భారత రత్న.సమాజంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి.కృషి చేసిన మహనీయులు. భారత రాజ్యాంగ రూపశిల్పి.డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ .గారు. పెదల అబివృద్ధి కోసం .వేలివాడల ఏదుగుదల కోసం ఎంతో కృషి చేశారు. సమజంలో ఎన్నోసార్లు అవమనలకు గురైనాడు. కేంద్రం. లోఎన్నోపార్టీ లు వస్తూన్నాయి పోతున్నాయి.ఈప్పడూ ఉన్న. భరతీయజనతపార్టీ..వారి ని మేము కోరేది. ఎమంటే.భరత్ కరెన్సీ మీది .డా.బి.ఆర్. అంబేద్కర్ గారి. పోటోతో.ముంద్రించి.ఆనోట్లాను.అందుబాటులో కి తేవల్లాన్నారూ. ఈకార్యక్రమంలో. సిపియం పార్టీ నాయకులు. యం.బాలరాజు.పి.నాగేశ్వరరావు. ఆవులయ్య. మౌలాలి. మనోహర్. హనుమంతరెడ్డి. గంగూలు.పవన్ రెడ్డి. నారాయణ. స్వచ్ఛ భారత్. కార్మికుడు.పాపయ్య. సిఐటియు నాయకులు. యోబు.గోపాల్ నాయక్.పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవ్య బైక్ ర్యాలీ, ప్రజల భాగస్వామ్యంలో ఘన నివాళులర్పణ



కర్నూలు జిల్లా **రాయలసీమ న్యూస్ ఏప్రిల్ 14 :** ఎమ్మిగనూరు, 14 ఏప్రిల్ 2025: దేశంలోని శ్రేష్ఠమైన రాజనీతికుడిగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా పేరొందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని, వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి మార్గదర్శకత్వంలో, సీనియర్ నాయకుడు శ్రీ బుట్టా శివ నీలకంఠ,రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు శ్రీ వై రుద్రగౌడ్ గార్ల నాయకత్వంలో ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్న తరువాత, డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పుష్పాంజలులు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. డా. బీఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వానికి మార్గదర్శిగా, బహుళసామాజిక వ్యవస్థలో బలహీన వర్గాలకు ఆశాకిరణంగా నిలిచిన మహోన్నత నాయకుడని శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు పేర్కొన్నారు. "అంబేద్కర్ గారు కేవలం రాజ్యాంగం రచించిన మేధావి మాత్రమే కాదు %-% బహుళ వర్గాల సమగ్ర అభివృద్ధికి శిల్పిగా చరిత్రలో నిలిచిపోయారు" అని అన్నారు. 1891లో మహారాష్ట్రలో జన్మించిన అంబేద్కర్ గారు, చిన్ననాటి నుంచే కుల వ్యవస్థ తీవ్రతను ఎదుర్కొన్నారు. కానీ నిరుత్సాహపడకుండా విద్యను ఆయుధంగా మార్చుకొని, కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో చదివి భారతదేశంలోనే అత్యంత విద్యావంతులలో ఒకరిగా నిలిచారు. ఆయన దళితుల కోసం విద్య, రిజర్వేషన్లు, సామాజిక హక్కులు సాధించేందుకు నిత్యం పోరాడారు. కేవలం ఉద్యమాల ద్వారానే కాదు %-% చట్టం ద్వారా, శాసనసభల ద్వారా మార్పు తీసుకురావాలనే విశ్వాసంతో రాజ్యాంగాన్ని రూపుదిద్దారు. ఆయన సిద్ధాంతాలు %-% "ఎడ్యుకేట్, అగిటేట్, ఆర్గనైజ్" నేటికీ యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నాయి. "డా. అంబేద్కర్ గారి ఆశయాలను నిజం చేయడమే వైఎస్ జగన్ గారి పరిపాలనా ధ్యేయం. విద్యలో అమ్మఒడి, విద్యాదీవెన, ఆర్థిక న్యాయంలో నవరత్నాల పథకాలు, బలహీన వర్గాల సాధికారతకు కార్పొరేషన్‌లు %-% ఇవన్నీ అంబేద్కర్ కలల సమాజానికి నిర్మాణ దారులుగా నిలిచాయి" అని శివ నీలకంఠ గారు పేర్కొన్నారు. అయితే ఈ ఆశయాలను ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం క్షీణతకు గురిచేస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. "విజయవాడలో వైఎస్సార్సీపీ హయాంలో నిర్మించిన అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పాన్ని పీపీపీ విధానంలో ప్రైవేటుకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుండటం దురదృష్టకరం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహానికి విద్యుత్ లైట్లు లేకుండా చేయడం, పారిశుధ్యాన్ని గాలికొదిలేయడం, ప్రాంగణాన్ని డ్వాక్రా స్టాల్స్ కోసం వాడే ప్రయత్నం, చిల్డ్రన్ ప్లే ఏరియా, రెస్టారెంట్, కన్వెన్షన్ హాల్ నిర్మాణాలను నిలిపివేత %-% ఇవన్నీ అంబేద్కర్ భావజాలానికి తూట్లు పొడిచే కుట్రలని మండిపడ్డారు.

## లోక్ సత్తా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి




**రాయలసీమ న్యూస్ ఏప్రిల్ 14 :** పత్తికొండ :- నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని లోక్ సత్తా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలని కర్నూలు జిల్లా లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం లోక్ సత్తా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనందాచారి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు , దేశంలో అన్ని వర్గాల వారికి సామాజిక, న్యాయ, రాజకీయ రంగాల్లో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించి భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ తాలూకా అధ్యక్షులు జయరాముడు, పరమేష్ , షరీఫ్, రంగన్న, రామాంజనేయులు, రాముడు, రంగన్న, దస్తగిరి, పులికొండ, లాలూసాహెబ్, వీరేష్ , పరమేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ త్యాగ ఫలమే రిజర్వేషన్లు



కర్నూలు : కర్నూలు నగరంలో ఉన్న సంఘసంస్కర్త మరియు భారత రాజ్యాంగ నిర్మాత అయిన బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రిపబ్లికన్ విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ రిపబ్లికన్ విద్యార్థి సమైక్య ఏర్పడడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.ఆర్ ఎస్ ఎఫ్ రిపబ్లికన్ విద్యార్థి సమాఖ్య 1957లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సలహాతో ఆర్ ఎస్ ఎఫ్ వ్యవస్థాపక చైర్మన్ బార్ రాజాభౌ ఖోబ్రగాడే స్థాపించారు, స్వాతంత్ర్యం తర్వాత భారతీయ విద్యార్థులు చదువుకోవడానికి మరియు ఎలా చదువుకోవాలనే సమస్యను ఎదుర్కొంటున్నారు, అందుకే సంబంధిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడానికి అవసరమైన ఆర్ ఎస్ ఎఫ్ ను రాజాభౌ బిల్ చేశారు, స్కాలర్షిప్ సమస్య వంటి సమస్యలను పరిష్కరించడానికి దేశ వ్యాప్తంగా ఆర్ ఎస్ ఎఫ్ కమిటీ సభ్యులతో సహాయం అందించడం ప్రారంభించారు, స్వాతంత్ర్యం ప్రారంభంలో బాలికల విద్యను నిర్వహించడం నిషిద్ధం, అందుకే వారు మరియు వారి బృందం పాఠశాల మరియు కళాశాలలో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా మరింత ప్రేరేపించడం మరియు ఒప్పించడం ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎఫ్ నాయకులు రవి, ప్రవీణ్ , ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను బిజెపి సాధిస్తుంది ఆదూరి విజయ్ కృష్ణ



ఆదోని : : 135వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని, ఈ రోజు ఆదోని పట్టణంలోని గణేష్ సర్కిల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించబడిన కార్యక్రమం నిర్వహిం చబడింది. పూజా కార్యక్రమం అనంతరం బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సేవలు, సమాజానికి అందించిన అమూల్యమైన మార్గదర్శనం గురించి వివరించారు. "అంబేద్కర్ గారు మనకు ఇచ్చిన రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్య బలాన్ని నిలబెట్టే శక్తిగా నిలుస్తోంది. ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రతి ఒక్కరూ సమానత్వాన్ని, న్యాయాన్ని, స్వేచ్ఛను అనుసరించాలి," అని పేర్కొన్నారు. అవకాశాల సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహాత్ముడు అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని నార్త్ మండల అధ్యక్షులు మహదేవ్, అమరావతి నగర్ కౌన్సిలర్ లలితమ్మ,ఎక్స్ కౌన్సిలర్ మధుసూదన్ శర్మ,మల్లికమ్మ, మహిళా మోర్చా నాయకురాలు రత్నబాయి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్ కుమార్,యువ మోర్చా మండల అధ్యక్షులు శివ, వాల్మీకి సాయి ప్రసాద్, తాయన్న వాల్మీకి , చంద్ర వాల్మీకి , నరసింహులు, పరమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి

### విద్య అకాడమిలో ఘనంగా అంబేద్కర్134వ జయంతి ఉత్సవాలు

### ముఖ్య అతిథులుగా నాగార్జున యూనివర్శిటీ రీసెర్చ్ స్కాలర్ పగడాల ఆనంద్ బాబు.



కర్నూలు : : పూలే, అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా కర్నూలులోని బిర్లా కాంపౌండ్ నందు ఉన్న విద్య అకాడమీలో అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జున యూనివర్శిటీ రీసెర్చ్ స్కాలర్, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ బాబు హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థులకు అంబేద్కర్ స్ఫూర్తి అని, మనిషి యొక్క విలువను చదువు పెంచుతుందని తెలిపారు. నేటి విద్యార్థులు చదువుతో పాటుగా సామాజిక స్పృహను కలిగి ఉండాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, విద్య అకాడమి డైరెక్టర్ కె వెంకటేశ్వరమ్మ, రోపా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# 134 వ జయంతి వేడుకలు




కర్నూలు : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల సందర్భంగా నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్స్ అసోసియేషన్ సంఘ భవనం నందు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ .చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జిల్లా అధ్యక్షుడు మరియు సంఘ సభ్యులు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు యం. అబ్దుల్ ఖాదర్ తో పాటు ఉపాధ్యక్షులు శ్రీను, కార్యదర్శి పోల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ డ్రైవర్ రాజారావు, మాజీ అధ్యక్షులు కృపాకర్, మాజీ అధ్యక్షుడు మోహన్ రావు, మాజీ ఉపాధ్యక్షులు, మాజీ సభ్యులు సామెల్ మరియు అసోసియేషన్ సభ్యులు జయ బాబు, రంగనాయకులు, వ్యవసాయ శాఖ జెడి డ్రైవర్ తిరుమల్, మాజీ డ్రైవర్ త్రినాథ్, సుబ్బారెడ్డి, మద్దిలేటి, శివరామకృష్ణ మెడికల్ డిపార్ట్మెంట్ కృష్ణ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం లొ అంబేద్కర్ జయంతి



తుగ్గలి :- మండల కేంద్రమైన తుగ్గలి లోని తహసీల్దార్ కార్యాలయంలొ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రచయిత, భారతరత్న బిరుదాంకితుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన మారేళ్ళ వీఆర్వో రెహమాన్, సిబ్బంది తొ కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ వెంకటరాముడు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలన్నింటిని చదివి, భారత దేశానికి అవసరమైన రాజ్యాంగాన్ని రచించాడని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాల కంటే అత్యున్నతమైనదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన నంద్యాల టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్



నంద్యాల. నంద్యాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని బొమ్మల సత్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కరనీ కొనియాడారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు నాగేష్, సందీప్,ఠాగూర్,శంకర్ ,షబ్బీర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్ టెస్ట్ కంట్రోల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నంద్యాల : నంద్యాల ప్రభుత్వ మరియు వైద్య కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ శానిటేషన్ పేస్ట్ కంట్రోల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పొందుపరిచిన ప్రకారం వేతనాలు ఇవ్వాలని శనివారం సాయంత్రం జరిగిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంకు ముఖ్య అతిధులుగా హాజరైన న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అయిన ఎన్ఎండి ఫరూక్,జిల్లా కలెక్టర్ కు కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట, ముద్దులు, సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్, సెక్యూరిటీ శానిటేషన్ బెస్ట్ కంట్రోల్ కార్మికులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ సర్వోజన ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాలలో సెక్యూరిటీ, పారిశుద్ధ్య మరియు పేస్ట్ కంట్రోల్ కార్మికులుగా గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని నంద్యాల ఏరియా ఆసుపత్రిగా ఉన్నప్పుడు పారిశుద్ధ్య కార్మికులు దాదాపు 85 పనిచేసేవారని ఇప్పుడు జిల్లా ఆసుపత్రి అయిన తర్వాత 55 మందికి మాత్రమే కుదించారని ఇతర పోస్టులు అన్ని భర్తీ చేసి పరిశుద్ధ కార్మికులను మాత్రం కుదించడం వల్ల కార్మికులకు పని భారం ఎక్కువై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే సెక్యూరిటీ మరియు బెస్ట్ కంట్రోల్ కార్మికులకు సంబంధించి ఎం ఓ యు ప్రకారం 18000 ఇవ్వాలని కానీ 8000 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటు న్నారని మిగతా డబ్బులు అంతా కాంట్రాక్టర్ మింగేస్తున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. అలాగే కార్మికులకు ఏ నెలకా నెల వేతనాలు అందక ఐదు నెలలు ఆరు నెలలు పెండింగ్లో ఉంటున్నాయి వేతనాలు ఆయా నెలలో ఇవ్వాలని అలాగే కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని కార్మికుల వేతనలు వారి అకౌంట్లో పడేలాగా చర్యలు తీసుకోవాలని అలాగే పిఎఫ్ ఈఎస్ఐ ప్రతినెల సక్రమంగా అందరికీ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అలాగే వైద్య కళాశాల శానిటేషన్ కార్మికులు సెక్యూరిటీ కార్మికులు పేస్ట్ కంట్రోల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ



నంద్యాల. : కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ సర్కిల్ నందు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ హాజరై అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరి కృష్ణ మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మహేష్ మనోహర్, శ్రీనివాసులు, పాల్గొన్నారు

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



కర్నూలు : డా.. బీ.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రదాన కార్యదర్శి ఆద్వర్యంలో జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా డా.. బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల నివాళ్ళు అర్పించడం జరిగింది. కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు నాగారాజు యాదవ్, మరియు కె.ఇ.సత్య ముఖ్యులుగా హాజరు కావడమైనది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర మాల కార్పోరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి పోతురాజు రవికుమార్, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్, కర్నూలు జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు ధరూర్ జేమ్స్ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది కార్యక్రమంలో ,టి ఎన్ ఎస్ ఎఫ్రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్నా , రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్ , కర్నూలు నియోజకవర్గం ఐ టిడిపి అధ్యక్షులు మందా అఖిల్ , కర్నూలు నియోజకవర్గం 164 బూత్ ఇన్చార్జి .విష్ణు ,టి ఎన్ ఎస్ %వట% నాయకులు జలీల్ బాషా , తెలుగుయువత ఉపాధ్యక్షులు పేరపోగు రాజు , నాయకులు . ధరూరు రాంప్రకాష్ , జోహారాపురం బూత్ ఇన్చార్జి .కర్నాకర్ , టిడిపి నాయకులు లక్ష్మీపురం నాయకులు మారెన్న , టిడిపి నాయకులు .చలపతి బిసి నాయకులు . కృష్ణోజీరావు , జిల్లా బిసి సెల్ అధ్యక్షులు . సత్రం రామక్రిష్ణ , జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పి,హనుమంత రావు చౌదరి , సురేంద్ర బిసి నాయకులు రాంబాబు , కర్నూలు నియోజకవర్గానికి చెందిన . బెస్త వెంకటేశ్ ,కర్నూలు నియోజకవర్గం 15 వార్డ్ అంజి మరియు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# నవ భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.



పీలేరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను పీలేరు అంబేద్కర్ సర్కిల్లో సోమవారం ఉదయం నిలువెత్తు అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి చేసి అందరికీ పంచపెట్టి ఘన నివాళి అర్పించారు. ఆయన అట్టడుగు బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేసి అస్పృశ్యత నివారణకు భారత రాజ్యాంగంలో 17వ ఆర్టికల్ ను తెచ్చిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని. శాంతిచక్ర ఇంటర్నేషనల్ పీలేరు విశ్రాంత ఉద్యోగి పోతయ్య, విశ్రాంతడిఎస్పి చంద్రయ్య వెంకటేష్ ధరణి కుమార్ పూల శ్రీరాములుఅన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ స్వతంత్ర భారతావనికి మొట్టమొదటి న్యాయ శాఖామంత్రిరాజ్యాంగ రూపశిల్పి అని కొనియాడారు. మతం స్థానంలో సామాజిక చైతన్యం బోధించిన సంస్కర్త అని ఆయన జీవించినంత కాలము కులనిర్మూలన, సామాజిక సంస్కరణల కోసం అలుపెరుగని పోరాటం చేసిన చరిత్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ది అని కొనియాడారు. కులవ్యవస్థ ప్రగతికి అవరోధం అని గట్టిగా విశ్వసించారు. దళితుల సామాజిక సమస్యలపై వారి జీవన స్థితిగతుల పై గళమెత్తిన మొట్టమొదటి నాయకుడు విభిన్న కులాలు,మతాలు, సంస్కృతుల సమ్మేళనం అయిన భారత్ లో భిన్నత్వంలో ఏకత్వం సాధించాలంటే లౌకిక తత్వమే శరణ్యమని అదే ప్రగతికి సోపానమని గట్టిగా నమ్మిన మహనీయుడు డా,, బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో,రమణ, దామోదరం,రాఘవేంద్ర రెడ్డప్ప,వెంకటయ్య, యర్రయ్య,బలరామ్ జయచంద్ర,.హరి, పూలపోతయ్య, రేగంటిసూధాకర్, రమణ,లక్ష్మీ నారాయణ , శివయ్య,పీలేరు డివిజన్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# 134 రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## డేగులహాల్ సర్పంచ్ నీలకంఠ



ఆలూరు : ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం దేగుల హాల్ గ్రామంలో సర్పంచ్ నీలకంఠ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా నీలకంఠ మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిది అన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం అన్నారు. అసమానతలు లేని సమ సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి కట్టుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా జీవించాలని సర్పంచ్ నీలకంఠ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్. నల్లన్న, హెచ్. హనుమంతు, హనుమయ్య, వై. శివ, పోతులూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేవీబీ పురం లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..!!

**పార్టీలకు అతీతంగా నేతలు, దళిత సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘన నివాళులు..!!**

**పేదలకు అన్నదానం**



















కేవీబీ పురం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కెవిబిపురం మండలంలో పార్టీలకు అతీతంగా నేతలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా దళిత సంఘ నేతలు కార్యకర్తలు సైతం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో (ఎంపీడీవో ఆఫీస్ తహసిల్దార్ ఆఫీస్ పోలీస్ స్టేషన్) లలో సైతం అధికారులకు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకను నిర్వహించారు. అదే విధంగా భారత్ గ్యాస్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు ధనంజయన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. సదాశివపురం లో బసవయ్య (జాన్ పీటర్) ఆధ్వర్యంలో దళిత సంఘ నేతలతో కలిసి ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మీ నందకుమార్ ఆధ్వర్యంలోనూ చిత్తూరు ఉమ్మడి జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు ధనంజయల్ రెడ్డి నేతృత్వంలోనూ అదే విధంగా దళిత నేతలు థామస్ సాధు ఫల్గుణ రవిచంద్ర మురగయ్య చంద్రబాబు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జరిగిన సమావేశాల్లో వక్తలు అంబేద్కర్ రాజ్యాంగ చట్టం ఏర్పాట్లను గురించి వివరించారు. ఈ అంబేద్కర్ జయంతి వేడుకల్లో వైసిపి పార్టీ సీనియర్ నేతలు లాల్ బాబు యాదవ్, రమేష్ రామ్మోహన్ వర్మ పెంచలయ్య మోహన్ నాయుడు అశోక్ ఆరువేలూ, అదేవిధంగా టిడిపి నేతలు సురేష్ రెడ్డి నాగరాజు రెడ్డి , మాజీ సర్పంచి వెంకటేష్, మనోహర్ సుకుమార్, తదితరులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.

# అనగారిన కులాల ఆశా జ్యోతి డా.బి ఆర్.అంబేద్కర్




: కర్నూలు : అనగారిన కులాల ఆశా జ్యోతి డా.బి ఆర్.అంబేద్కర్ అని ప్రజా చైతన్య పార్టీ అధ్యక్ష కార్యదర్శులు శివశంకర్,క్రాంతి కుమార్ అన్నారు.కర్నూలు నగరంలోని ధర్మ పేట సర్కిల్ లో ప్రజాచైతన్య పార్టీ ఆధ్వర్యంలో డా. బిఆర్ . అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడి జీవిత చరిత్రను మరియు అతను ఎదుర్కొన్న అవమానాలను వివరించారు. ఆయన ఆశయాల స్ఫూర్తి కోసం మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజం అంటరానితనం లేనటువంటి సమాజం కుల రహిత సమాజం ఆర్థిక అంతరాలు లేనటువంటి సమాజం బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం అనే లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాట నడవాలని అన్నారు.ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు సాగాలని అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి దేశానికి దిశా నిర్దేశాన్ని చూపినటువంటి మహా నాయకుడిని ఇంకా ఒక జాతికి ఒక కులానికి అంటగడుతూ మాట్లాడడం బాధాకరమని అన్నారు. ఆయన మన భారతజాతికి మార్గదర్శకుడని మహోన్నతమైన వ్యక్తి అని రాజ్యాంగ రచనలు భాగంగా ముసాయిదా కమిటీని ఏర్పాటు చేస్తే ఆ కమిటీలో సభ్యులుగా ఉన్న అగ్రవర్ణాలు ఎవరు సహకరించకపోయిన కఠోర దీక్షతో భారత రాజ్యాంగాన్ని పూర్తి చేసి భారత జాతికి అంకితం చేసిన మహా నాయకుడు అని గుర్తించాలని అన్నారు. ఆయన ఒక కులానికో ఒక జాతికో నాయకుడు కాదని యావత్ భారతదేశానికి మహా నాయకుడు అని అన్నారు. ఆయనను ప్రపంచ దేశాలు అన్ని మహా మేధావిగా గుర్తించి ఇంగ్లాండు లండన్ క్రీం బిడ్జి లాంటి పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవిస్తూ ఉంటే మన భారత దేశంలో ఇంకా ఆయనను ఒక జాతికి ఒక కులానికి అంటగట్టడం బాధాకరమని ఆయనను మన భారత జాతిలో మహా నాయకుడిగా గుర్తించాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా మనం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య యువజన సంఘం నాయకులు సాగర్,కృష్ణ,మద్దిలేటి,పిసిపి గౌరవ సలహాదారులు బోయ చిన్నయ్య,ప్రకాష్ రావు,కాంగ్రెస్ నాయకులు బాలస్వామి, కమిటీ సభ్యులు మునెయ్య,జయరాజు,ఎంఆర్పీస్ నాయకులు బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



:ఆదోని : ఆదోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ బాలన్న మాదిగ అధ్యక్షతన ఆదోని.సాంబగల్ గ్రామంలో మరియు ఆదోని ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు,గుమ్మల,బాలస్వామి మాదిగ, టౌన్ కన్వీనర్ వన్నెల మణికంత మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి,ముఖ్య అతిథులుగా,ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ,జిల్లా సహాయ కార్యదర్శి పిఎస్ విరేష్ మాదిగ,శంకర్ నగర్ నాగేంద్రప్ప,మాదిగ,పాల్గొని,స్థానిక ఆదోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేకు కటింగ్ చేసి ఘనంగా జరుపుకొనివారు,మాట్లాడుతూ,అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం ఆయన కుటుంబాన్ని తన సర్వస్వాన్ని కోల్పోయిన దళితవర్గాల,దేవుడు,అంబేద్కర్ పుట్టినరోజును,ఈ తరం అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ తరఫున స్థానిక ఆదోనిలో అంబేద్కర్ కు పూలమాలలు వేసి స్వీట్లు పంచుకుంటూ జరుపుకుంటున్నాము అంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కును మరియు స్వేచ్ఛను మనము ఒకసారి గుర్తు చేసుకుందాం ఎందుకంటే అంబేద్కర్ చదివే రోజుల్లో ఆయన పడిన ఆవేదన నా దగ్గర కిందికి డబ్బు లేదు నిద్రకు సమయం లేదు ఎంత తొందర అయితే ఇంత తొందరగా నేను చదువుకొని నా సంఘాన్ని బలహీనవర్గాల ప్రజలను ఉద్ధరించడం కోసమే నా జీవితాన్ని గడపాలి అనేది అంబేద్కర్ లక్ష్యంగా పెట్టుకుని దళిత వర్గాల కోసం ఆయన చేసిన త్యాగాలు మరువలేనివి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో, జర్నలిస్ట్ సాంబగల్లు చార్లెస్ మాదిగ,ఎం ఎస్ పి నాయకులు బైచిగేరి తిమ్మన్న మాదిగ, దిబ్బనకల్ ఉసేనప్ప మాదిగ, జిల్లా నాయకులు హెబ్బటం జి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు మాదాస్ జగన్ మాదిగ, కోసిగి తాయన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రైల్వే ఈరన్న మాదిగ, టౌన్ ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి అమరావతి నరసింహా మాదిగ, టౌన్ కో కన్వీనర్ జిఎస్ దత్తు మాదిగ, సాంబగళ్ళు మాజీ ప్రెసిడెంట్ బాలరాజు ఆర్టీసీ కండక్టర్ ఆరోగ్యప్ప, ఆనంద్, దేవదానం,ఎం కాంతరాజు, మరియు పాల్గొన్నారు

## నేటిబాలలు డాక్టర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి. బలరాం.



పీలేరు: నేటి బాలలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయాలు ఆయన అడుగుజాడల్లో నడవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని స్థానిక సరోజినీ దేవి వీదిలో సోమవారం బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు బలరాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి బాలలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ నేటి బాలలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆయన ఆశయాలను ఆయన అడుగుజాడల్లో నడవాలని ప్రతిజ్ఞ చేయించారు.

# ఘనంగా జరుపుకున్న అంబేత్కర్ జయంతి



దేవనకొండం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా స్థానిక దేవనకొండ మండలం తహసీల్దార్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ఆర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ భారత సమాజానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, లౌకికవాద, గణతంత్ర రాజ్యాంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ గారి కృషి ఉందని, అలాగే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ గారు అని ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని, అన్నారు అలాగే సమాజం కోసం ఆయన సిద్ధాంతాలు అందరూ ఆచరించాలని ఆయన అన్నారు, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. అలాగే స్థానిక యస్ సి కాలని నుంచి యువకులు ఘనంగా ఊరేగింపుతో సంబరాలు చేసి స్థానిక బస్టాండ్ నందు అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పొట్లపాడు సుధాకర్ యం నరసారావు నరసప్ప తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




:ఆదోని : స్థానిక భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో లిడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ ప్రెసిడెంట్ తోవి నాగార్జున అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్, ఆదోని అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు ,ఆదోని అసెంబ్లీ కొ. కన్వీనర్ నాగరాజు గౌడ్ , ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు మాలేకర్ శ్రీనివాసులు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అడ్వకేట్ లోకేష్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదోని టౌన్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , రమేష్ ఆచారి ,బి నాగరాజు ,చెన్న బసప్ప ,,మహిళా మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఓబీసీ మోర్చా అధ్యక్షులు జేడీ రాఘవేంద్ర లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్య అకాడమిలో ఘనంగా అంబేద్కర్134వ జయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిథులుగా నాగార్జున యూనివర్శిటీ రీసెర్చ్ స్కాలర్ పగడాల ఆనంద్ బాబు.**



కర్నూలు :పూలే, అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా కర్నూలులోని బిర్లా కాంపౌండ్ నందు ఉన్న విద్య అకాడమీలో అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జున యూనివర్శిటీ రీసెర్చ్ స్కాలర్, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ బాబు హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థులకు అంబేద్కర్ స్ఫూర్తి అని, మనిషి యొక్క విలువను చదువు పెంచుతుందని తెలిపారు. నేటి విద్యార్థులు చదువుతో పాటుగా సామాజిక స్పృహను కలిగి ఉండాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటామని తెలిపారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, విద్య అకాడమి డైరెక్టర్ కె వెంకటేశ్వరమ్మ, రోపా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# క్లస్టర్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



: పత్తికొండ :- నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని క్లస్టర్ కార్యాలయంలో డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలూరు క్లస్టర్ ఏపీడీ పక్కిరప్ప క్లస్టర్ కార్యాలయంలో క్లస్టర్ టిఏ లు రత్నం, మహేష్, కంప్యూటర్ ఆపరేటర్ బాష, సిబ్బంది తొ కలిసి డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 134 వ జయంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాల కంటే అత్యున్నతమైనదని తెలిపారు. ప్రపంచంలోని మేధావులందరు భారత రాజ్యాంగన్ని కీర్తిస్తున్నారని ఆయన తెలిపారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా

# అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు.



కర్నూలు సిటీ : బహుజన్ సమాజ్ పార్టీ కర్నూల్ సిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి మరియు బహుజన్ సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ వ్యాప్తంగా మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని అద్భుతంగా నిర్వహించడం జరుగుతుంది ఈరోజు మనకు రాజ్యాంగము హక్కులు మహిళా హక్కులు రాజకీయ హక్కులు హిందూ ముస్లిం క్రిస్టియన్ అందరూ శేషశ్యామలంగా జీవించాలంటే రాజ్యాంగం అవసరం రాజ్యాంగంలో ఉన్న హక్కులు ఆర్టికల్స్ ఫండమెంటల్ రైట్స్ అన్ని కూడా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరిచారు ఈరోజు భారతదేశంలో అగ్రవర్ణ పార్టీలు రాజాధికారం వైపు ఉండడం వల్ల రాజ్యాంగాన్ని 5% కూడా అమలు చేయడం లేదుమిత్రులారా ఈరోజు పేదరికంలో ఇంకా ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు రాజ్యాంగాన్ని అమలుపరచుకునే బాధ్యత బహుజనులైన 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద ఓసీల పట్ల ఎంతైనా ఉంది మన పైన దాడులు మరియు అత్యాచారాలు మహిళల పైన జరుగుతున్నాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటాం ప్రభుత్వం భారతీ జనతా పార్టీ ,తెలుగుదేశం జనసేన పార్టీలు అన్నీ కూడా అగ్రవర్ణ పార్టీలే ఈ పార్టీలు అధికారంలో ఉన్నంతవరకు ఇలాంటి దాడులు జరుగుతూనే ఉంటాయి కాబట్టి బహుజనులందరూ గుర్తించుకోండి బహుజన్ సమాజ్ పార్టీ రాజ్యాంగమే మేనిఫెస్టో ప్రకటించింది కాబట్టి ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కుల కోసం సాధించుకోవాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా సాధ్యం. కర్నూల్ సిటీలో సుమారు 52 వార్డులు ఉన్నాయి వాటిని త్వరలో మేము పోటీ చేసి కచ్చితంగా మేము 30 వార్డులు గెలుచుకునే విధంగా బహుజన్ సమాజ్ పార్టీ కృషి చేస్తుంది వార్డుల్లో కరెంటు సమస్యలు మురికి కాలవల సమస్యలు ఇంటి పనులు తగ్గించడం కరెంట్ బిల్లులు తగ్గించడం మొదలైన వాటిపైన బహుజన్ సమాజ్ పార్టీ కచ్చితంగా స్పందిస్తుంది కర్నూల్ సిటీ లో నీటి సమస్య గాని మరి చాలా పనులు పెండింగ్లో ఉన్నాయి వాటి విషయంలో కచ్చితంగా అధికారులతో మాట్లాడి వాటి విషయంలో పనిచేస్తామని కర్నూల్ సిటీ కన్వర్గా అన్నారు ఈ కార్యక్రమానికి యం.రాజ్ కుమార్ లేబర్ కాలనీ 45 వార్డు ఇన్చార్జ్ మైనార్టీ నాయకులు అస్లాం ,పఠాన్ సాధిక్, ఫైసల్, గంధం నాగరాజు బీఎస్పీ సంతోష్ నగర్ 40 వార్డు సభ్యులు సుధీర్ కుమార్ యూత్ లీడర్ బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆత్మకూరు పాత బస్టాండ్ ఆవరణంలో డాక్టర్

# బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





ఆత్మకూరు ఏప్రిల్ 14 : నంద్యాల జిల్లాశ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ.జయంతి పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలోస్థానికపాత బస్టాండ్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికిఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు గజమాలతోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావి భారత పౌరులకు భవిష్యత్తు తరాలకు వారు అందించిన త్యాగం ఫలాలను అందజేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు పేద బడుగు బలహీన వర్గాలన్నీ కూడా అందరితో సమానమే అని చాటి చెప్పిన నాయకుడు అన్నారు ఆయన చూపిన బాటలో మార్గం నిర్దేశకత్వంలో ప్రతి ఒక్కరూ పయనిద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మరూఫ్ ఆసియా. బేగం. డి.ఎస్.పి రామంజినాయక్. పట్టణ సీఐ రాము. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ %ూా%రాయుడు . సిరికల్చర్ ఏడి నాయక్ . డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ కమిటీ సభ్యులు.ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్సన్ . ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి భాష పోగుల దరగయ్య. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిబుజ్జి. మాల మహానాడు మురహరి మల్లయ్య.మాల మహానాడు వార్తా విలేకరి రవి.మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు చింతలయ్య. మాల మహానాడు క్రిస్టఫర్ .ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణ .ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వనమాల పుల్లయ్య.జవహర్ నాయక్ టీచర్ టిడిపి మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి. అబ్దుల్లాపురం భాష. జనసేన నాయకుడు %ఎ%అరుణ్. ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు పొదుపు లక్ష్మీ మహిళలుతదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్

# అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన వివిధ పార్టీల , విద్యార్థి సంఘాల నాయకులు



: ఏప్రిల్ 14, పత్తికొండ :- భారత రాజ్యాంగం ని రచించిన భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, విద్యార్థి సంఘాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భారత రత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని అంబేద్కర్ సర్కిల్ లోని డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల , విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, ప్రముఖ న్యాయవాది కల్మాడి సురేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు పందికోన రామానాయుడు, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ని జరుపుకున్నారు. వైకాపా కార్యాలయం నుండి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీపీ నారాయణ దాసు, వైకాపా మేధావుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీరంగడు, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు చేశారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, దళిత పోరాట సంఘం రాష్ట్ర నాయకుడు గురుదాసు, సిపిఐ జిల్లా కార్యదర్శి



నబిరసూల్, దూదేకొండ ఎంపీటీసీ పెద్దరంగన్న, పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఏబివిపి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్టిసి బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ డా " భరత్ నాయక్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి ని జరుపుకున్నారు.

# పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్

### అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..

### మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషి



నంద్యాల : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కూడలిలో ఏర్పాటైన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, రాష్ట్ర దృశ్యకళల మాజీ డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాసంఘాల నేతలు దళిత సంఘాల నేతలు విద్యార్థి యువజన సంఘాల నేతలు హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులకు, భవిష్యత్ తరాలకు వారు అందించిన త్యాగ ఫలాలను అందజేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి డా. అంబేద్కర్ గొప్పతనం వల్ల భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశాల సరసన ఒకటిగా నిలిచిందన్నారు. దేశం లో నాడు వివిధ వర్గాలుగా విడిపోయిన పరిస్థితులను చక్కదిద్దేందుకు, సమ సమాజ స్థాపనకు, రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలను ఒకతాటిపై నిలిపి ముందుకు నడిపించిన మేధావి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలన్నీ కూడా అందరితో సమానమే అని చాటి చెప్పిన దార్శనికుడన్నారు. ఆయన చూపిన బాటలో మార్గ నిర్దేశకత్వంలో ప్రతి ఒక్కరు పయనిద్దామని పిలుపునిచ్చారు. భావితరాలకు వారు అందించిన త్యాగఫలాలను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్



జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో విజయవాడలో అతిపెద్ద సామాజిక న్యాయ విగ్రహాన్ని నిర్మించి ప్రజలందరికీ ఆయన యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని చాటి చెప్పారని తెలిపారు. అలాగే కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేసి ఆయనకు నిజమైన నివాళి అందించారన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటల్లోనే కాక చేతల్లో చూపిన నాయకుడని కొనియాడారు. నంద్యాల పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు ఒక నిర్ణయానికి రావడానికి స్వాగతిస్తున్నామని, నూతన విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేకంగా నంద్యాల ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వృశ్చికలల డైరెక్టర్ సునీత అమృతరాజ్, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్, వైసిపి నాయకులు కారు రవికుమార్, ఆంజనేయులు, రవికుమార్, మరియు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలారుదిన్నె గ్రామంలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



దేవనకొండ రూరల్ం : దేవనకొండ మండలం అలారుదిన్నెగ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం. పార్టీ మరియు నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ మల్లయ్య. మాజీ ఎంపీటీసీ రామారావు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను నెరవేర్చిన రోజే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళులు అని కొనియాడారు ఈరోజు అన్ని వర్గాల వారికి సమాంతర న్యాయం చేసిన అంబేద్కర్ గారు ఒక జాతికి ఒక కులానికి నాయకుడు కాదు ఆయన అందరివాడు అన్ని వర్గాలకు చెందిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని ఆయన అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాల మహానాడు సంఘ నాయకులు గ్రామ పెద్దలు మాల నాగరాజు గర్బు రంగన్న. మాల ఆంజనేయులు గోవిందు.రాము రంగన్న అంబేద్కర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రేపు నంద్యాలలో వైఎస్సార్సీపీ నిరసన...

### పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్



నంద్యాల కేంద్రప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ నంద్యాలలో మంగళవారం సాయంత్రం గాంధీ చౌక్ వద్ద వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్చైర్ పర్సన్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహంలో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ....వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిన కూటమి ప్రభుత్వం మైనార్టీలకు తీరని అన్యాయాన్ని చేసిందని, ఇది మంచి ప్రభుత్వం కాదని ముంచే ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. నాడు ముస్లింలకు అండగా నిలుస్తానని నమ్మబలికి ఎన్నికల్లో ఓట్లను దండుకుని నేడు ముస్లింలకు శరాఘాతం అయిన నల్లచట్టాలకు మద్దతు తెలిపి నట్టేట ముంచారని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు అన్నరీతిలో రాజకీయ చేయడం సరికాదన్నారు. లోక్సభలో, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ఓటువేసిందని, అయితే కూటమి ప్రభుత్వం చంద్రబాబు వైఎస్సార్పార్టీ నాయకుల పై బురదజల్లే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నంద్యాలలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్నారని నేడు మైనార్టీలకు అన్యాయం జరిగితే నోరుమెదపకపోగా నిరసన తెలిపేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు ఇచ్చేందుకు అడ్డుపడుతున్నారని తెలిపారు. ముస్లిం మనోభావాలను గౌరవించకుండా వ్యవహరిస్తున్నారని మంత్రి తీరును తప్పుపట్టారు. మైనార్టీల గొంతుకలను నొక్కడానికి ప్రయత్నిస్తే ఎక్కడా మూగపోవని పెద్ద ఎత్తున్న ఎగసిపడి ఉద్యమిస్తారని హెచ్చరించారు. భారత దేశం లౌకిక దేశమని గుర్తుంచుకోవాలని కోరారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుతో నేడు మైనార్టీల హక్కులను, ఆస్తులను కాపాడుకొనే పరిస్థితి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఉభయ సభలో తమ నేతలకు విప్ జారీ చేశారని గుర్తు చేశారు. విప్ కు కట్టుబడి ఓటు వేశారని తెలిపారు. బీజేపీకి మద్దతు తెలిపిన కూటమి ప్రభుత్వం మైనార్టీలకు ద్రోహం చేశారన్నారు. అపద్దపు బూటకపు మాటలను ప్రజలు నమ్మరన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ....వక్ఫ్ సవరణ బిల్లు నల్లచట్టాల వల్ల మైనార్టీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి వత్తాసు పలికిన కూటమి వైఖరిని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉందని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో అందరు పాల్గొని మైనార్టీలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, డిస్ట్రిక్ట్ ఇన్టలెక్చువల్ వింగ్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్, మైనార్టీ నాయకులు జీఎం గౌస్ , జిల్లా వైఎస్సార్సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, జిల్లా జనరల్ సెక్రటరీ సోమశేఖర్రెడ్డి, వైఎస్సార్సీపీ కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్, చింపింగ్ బాష, మాజీకౌన్సిలర్ జాకీర్ హుసేన్, మైనార్టీ నాయకుడు సోహైల్ రానా,కారు రవికుమార్, మహబూబ్ బాషా, దాదా బాయ్, నజీర్ వైఎస్సార్సీపీ నాయకులు రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ మెటల్ మర్చంట్.

# 50 సంవత్సరాలు పూర్తి ఘన వేడుకలు.




హైద్రాబాద్ : టైగర్ అలీ నవాబ్ కు ఘనంగా శాలువా కప్పి సన్మానం చేసిన గుండేటి భూమయ్య మరియు రామకృష్ణ వివరాలకు వెళ్తే జగిత్యాల జిల్లా కోరుట్ల కేంద్రంలోని ఇందిరా రోడ్ లో ఉన్న రామకృష్ణ మెటల్ మర్చంట్ ఈ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కస్టమర్లకు ప్రత్యేకంగా ఆఫర్లు ప్రతీక డిస్కౌంట్ అందుబాటులకు తెచ్చారు..1975లో స్థాపించిన రామకృష్ణ మెటల్ మార్చేంట్.. మీ దివ్య ఆశీస్సులతో మరెన్నో సంవత్సరాలు ముందడుగు వేయాలని ఆలోచనలతో మీ సహకారాలతో మేము ముందుకు దూసుకుపోతున్నాము దయచేసి మమ్మల్ని మా కుటుంబ సభ్యులందరినీ దీవించండి మీ ప్రేమ అభిమానం ఉంటేనే మేము దాదాపు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మీ ప్రేమ అభిమానం మాకు ఎల్లప్పుడూ ఉండాలి మీ దివ్య ఆశీస్సులు మాతో ఉండాలి ప్రతి ఒక్క కస్టమర్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆదర అభిమానంతో మళ్లీ మా షాపులోకి రావాలని కోరుతున్నాం అని తెలియజేసిన రామకృష్ణ మెటల్ మర్చంట్ మేనేజింగ్ డైరెక్టర్ గుండేటి భూమయ్య .రామకృష్ణ రవికృష్ణ వచ్చిన ముఖ్య అతిథులకు శాలువా కప్పి సన్మానం చేపట్టిన గుండేటి భూమయ్య.. గుండేటి రామకృష్ణ... ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు హాజరయ్యారు వారి అందరికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి శాలువా కప్పి సన్మానం చేపట్టిన గుండేటి భూమయ్య మరియు రామకృష్ణ.. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనంగా వేడుకలు నిర్వహి అలాగే స్థానిక వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అనంతరం వచ్చిన ముఖ్య అతిథులకు భోజనం సౌకర్యం అలాగే కస్టమర్లకు గిఫ్ట్ హంపర్స్ కూడా అందజేశారు.. ముఖ్య అతిథులుగా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్..పోలీస్ నజర్ న్యూస్ సీఈఓ షేక్ రహీమ్.. గుండేటి రామకృష్ణ లలిత. గుండేటి రవికృష్ణ లావణ్య. అక్కల దేవి శ్రీనివాస్ కనకాంబ ఎంపీడీవో.. గోనె రాధాకృష్ణ లలితాంబ. సాధన హాస్పిటల్ డాక్టర్ కటకం జగదీశ్వర్ ఎంబీబీఎస్ డి ఎ. డాక్టర్ అనురాధ జగదీశ్వర్ ఎంబిబిఎస్ డిజిఓ. గుండేటి ఆదిత్య కృష్ణ శరణ్య. అభినవ్ కృష్ణ. మగ్గనియా ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అలాగే స్థానిక అన్ని పార్టీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం కస్టమర్లకు ప్రత్యేకంగా డిస్కౌంట్ తో పాటు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రామకృష్ణ స్టీల్ మార్చేంట్ కస్టమర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన గుండేటి భూమయ్య విజయ దంపతులు

## ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్

# బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు.



ఆత్మకూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆత్మకూరులో భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జి శ్రీనివాసులు ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అణగారిన వ్యక్తుల కొరకు సమాజంలో పీడింపబడుతున్న వారి కొరకు ప్రత్యేకమైన హక్కులను ఏర్పాటు చేశారు సమాజంలో ఉన్న వ్యత్యాసాలను తొలగించడానికి రాజ్యాంగ రచనలో ఎంతో ఉపయోగపడింది అని ఆయన తెలియజేశారు అంతేకాక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ జి కృష్ణ సార్ మాట్లాడుతూ భారతీయులకు రాజ్యాంగము ద్వారా రావలసిన హక్కులను విధులను తెలియజేశారు వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మావతి బాయ్ గారు భారత రాజ్యాంగ రచనలు అంబేద్కర్ సేవలు ఘనీయమని కొనియాడారు విద్యార్థులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి గురించి రాజ్యాంగ రచన గురించి వారు చేసిన కృషి గురించి విద్యార్థులు వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## తహసీల్దార్ కార్యాలయం లో భారతరత్న

# డా, బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



: తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం ఆర్థికవేత్త, న్యాయ కోవిధుడు, రాజనీతజ్ఞుడు, అంతరానితనం వివక్షులపై అలుపు ఎరగని పోరాటం చేసిన, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను వరదయ్యపాలెం, తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన కరచాల ధ్వనుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, పేదల పెన్నిధి ఆయన రచించిన రాజ్యాంగము ఈరోజు అనేకమంది పేద బిడ్డల జీవితాలలో వెలుగును నింపింది, అందువల్ల ప్రతి ఒక్కరూ యువతీ యువకులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని విద్య పరంగా ప్రతి ఒక్కరూ ప్రతిభవంతులు కావాలని తమ బ్రతుకు బాటలకు బాసట వేసి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన స్ఫూర్తిదాయకముతో భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ప్రతి ఒక్కరూ తమ జీవితాలను వెలుగులు నింపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు మధు స్వామి, రవి రెడ్డి, మోహన్, హనీఫ్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు

## వా నెల్లూరు లో భారతరత్న

# డా, బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఆర్థికవేత్త, న్యాయ కోవిధుడు, రాజనీతజ్ఞుడు, అంతరానితనం వివక్షులపై అలుపు ఎరగని పోరాటం చేసిన, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సత్యవేడు మండలం, వా నెల్లూరు లో సోమవారం సాయంత్రం అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా ఇంచార్జి బాలగురవం భరణి బాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన కరచాల ధ్వనుల మధ్య ఘనంగా చేపట్టారు ఈ సందర్భంగా జయంతి వేడుకలకు ముఖ్య అతిధి గా విచ్చేసిన శ్రీ సీటీ హై టెక్ పోలీస్ స్టేషన్ సీఐ బి వి శ్రీనివాసులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, పేదల పెన్నిధి ఆయన రచించిన రాజ్యాంగము ఈరోజు అనేకమంది పేద బిడ్డల జీవితాలలో వెలుగును నింపింది, అందువల్ల ప్రతి ఒక్కరూ యువతీ యువకులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని విద్య పరంగా ప్రతి ఒక్కరూ ప్రతిభవంతులు కావాలని తమ బ్రతుకు బాటలకు బాసట వేసి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన స్ఫూర్తిదాయకముతో భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ప్రతి ఒక్కరూ తమ జీవితాలను వెలుగులు నింపుకోవాలని ఆకాంక్షించారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి అక్కడ ఉన్న ప్రజలకు భోజనం వడ్డించారు ఈ కార్యక్రమంలో వెట్టి నవీన్, అజిత్, ఆర్ అభిన్, వి, గోవిందా స్వామి, బి, ఏలూమలై, బి, దిన, బి దినేష్, ఎం రామూర్తి, వి రవి టీడీపీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



అనంతపురం : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మరియు శింగనమల మండల కేంద్రాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి సామాజిక సమానత్వానికి బలమైన పునాది వేశారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా మనం సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను నిలబెట్టుకోవచ్చు" అని పేర్కొన్నారు. అలాగే, ఎమ్మెల్యే శ్రావణి యువతకు పిలుపునిస్తూ, "అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలను అధ్యయనం చేసి, వాటిని అనుసరించడం ద్వారా మన సమాజాన్ని మరింత న్యాయసమ్మతంగా తీర్చిదిద్దగలము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,, కూటమి నాయకులు విద్యార్థులు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

### ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం : భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ ఆశయాలతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మన కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అదే దిశగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కంబదూరు మండల టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు డాక్టర్ బీఆర్ అంబెద్కర్ 134 వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి అంబెద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి అక్కడే కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని, సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ అంబెద్కర్ స్ఫూర్తితో కళ్యాణదుర్గం ప్రాంతంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ఇప్పటికే అంబెద్కర్ ఆశయాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి చేస్తున్నారని, కంబదూరు మండల కేంద్రంలో ఆర్వో ప్లాంటులను నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని, అలాగే అంబెడ్కర్ భవన నిర్మాణం కోసం స్థలం చూపించమని ఆర్డీఓకి చెప్పామని త్వరలోనే నిధులు మంజూరు చేయించి భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు.. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు శివన్న, కళ్యాణదుర్గం మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశులు, మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు, మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, గాజుల శ్రీరాములు, సురేంద్ర, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, సుబ్బరాయుడు, గోళ్ళ రమేష్, మల్లిపల్లి నారాయణ, రామ్మోహన్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జులు రాళ్లనంతపురం నాగరాజు, సన్న తిమ్మరాయుడు, సుధాకర్, బిల్లే ప్రభాకర్, ముత్యాలు, నాయకులు, కార్యకర్తలు జై బీమ్ నాయకులు పాల్గొన్నారు..

## పల్లెల రూపురేఖలు మారుస్తాం

### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, : అందమైన రహదారులు నిర్మించి పల్లెల రూపురేఖలు మారుస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రకటించారు. అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డిలో రూ.40 లక్షలు, పాములరాయి గ్రామంలో రూ.20 లక్షలతో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ఆదివారం ఆమె ప్రారంభించారు. పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధి విస్మరించిందని మండిపడ్డారు. వైకాపా ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంత ప్రజలే కాకుండా పట్టణ, నగర ప్రాంత ప్రజలు కూడా దారుణంగా తయారైన రహదారులతో అనేక అవస్థలు పడ్డారన్నారు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా, మరెందరో వికలాంగులుగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు లేని గ్రామాలకు పిల్లలను ఇవ్వడానికి కూడా అమ్మాయిల తల్లిదండ్రులు ఆలోచించే పరిస్థితి గతంలో ఉండదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక..అన్ని ప్రాంతాల రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తూ.. అభివృద్ధి చేస్తున్నట్లు పరిటాల సునీత తెలిపారు. రహదారులు బాగుంటేనే మెరుగైన రవాణా సౌకర్యాలు ఉంటాయని, అప్పుడే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆమె పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా ఏడాది కాకనే అనేక ప్రాంత రహదారులు వేగంగా అభివృద్ధి చెందడం కళ్లారా చూస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి పంచాయతీ రాజ్ అధికారులు కూడా పనులను వేగవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. అందుకు పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను అభినందించారు. పీఆర్ డీఈఈ కె.లక్ష్మీనారాయణ, ఏఈ వెంకట శేషయ్య, ఎంపీడీఓ దివాకర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వేణుగోపాల్, టీడీపీ రూరల్ మండల కన్వీనర్ సూర్యనారాయణ, నాయకుడు పాములరాయి రఘు తదితరులు పాల్గొన్నారు.

## విజయంలో విద్యార్థుల పట్టుదల.... ఉపాధ్యాయుల కృషి మరువలేనిది.

-సరస్వతీ పుత్రులు... పుత్రికలకు... బిజెపి మంత్రి శుభాకాంక్షలు.

-విద్యార్థినీ విద్యార్థులు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోండి.

-ఇష్టమైన కోర్సులు ఎంచుకోండి - మీ విద్యాభివృద్ధికి నేను అండగా ఉంటా.

-ఇంటర్ విద్యార్థులతో మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, హిందూ టైగర్ హరీష్ బాబు.



ధర్మవరం రూరల్ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్తి కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాయి కృప జూనియర్ కళాశాల, వాసవి జూనియర్ కళాశాల, పలు కళాశాల విద్యార్థులను సోమవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫోన్ లో విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలను పంచుకున్నారు. ఇంటర్ పరీక్షలో మంచి మార్కులు సాధించినందుకు విద్యార్థులందరికీ శుభాకాంక్షలు చెపుతూ ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలను సాధించాలన్నారు. విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషించిన అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థుల కోసం ప్రభుత్వం మంచి సదుపాయాలను కల్పిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్య వల్ల మాత్రమే సాధ్యమవుతుందని , ప్రతి విద్యార్థి తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తాము చదవదలచుకొనే కళాశాలల్లో చేరడానికి తాను సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, సాయి కృప జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం రెడ్డి, ధనుంజయ, వాసవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి, ఇంచార్జ్ శివ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా సరిహద్దుల్లో అక్రమ మద్యం దందాపై నిరంతర దాడులు

### ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలన


ODISHA -ANDHRA PRADESH INTER STATE BORDER RAID ON 11-04-2025 : SRIKAKULAM DISTRICT

విజయవాడ : సరిహద్దు ప్రాంతాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణా అణిచివేతకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ భారీ స్థాయిలో ఆపరేషన్ నిర్వహిస్తోంది. నవోదయం 2.0 కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలోని ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దులలోని కీలక ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడుల ద్వారా అనేక మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసమయ్యాయి, వందలాది లీటర్ల బెల్లం ఊట, నాటు సారా పట్టుబడింది. సాధారణ పరిపాలనా శాఖ (రాజకీయం) , ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా స్పష్టమైన ఆదేశాలతో ఈ దాడులు చేపట్టబడ్డాయి. మీనా మార్గనిర్దేశనలో ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్దేవ్ శర్మ నేతృత్వంలో రాష్ట్రం నుంచి 228 మంది, పొరుగు రాష్ట్రాల నుంచి 153 మంది ం మొత్తం 381 మంది అధికారులు ఈ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. మొత్తం 56,200 లీటర్ల బెల్లం ఊట, 2,070 లీటర్ల నాటు సారా, 25 కిలోల అమోనియా స్వాధీనం చేసుకున్నారు. 50 మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసం చేయడం జరిగింది. మొత్తం 28 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలో, ఏప్రిల్ 11న జరిగిన దాడుల్లో నరసన్నపేట, ఇచ్ఛాపురం, పాలసా తదితర స్టేషన్ల నుంచి 52 మంది ఎక్సైజ్ అధికారులు, ఒడిశాలోని చికుడి, జార్డా ప్రాంతాల నుంచి 80 మంది అధికారులు పాల్గొన్నారు. పోట్కాసింగ్, బుడజోలా, గోంగాపూర్ లాంటి మద్యం ఉత్పత్తి హాట్స్పాట్లపై దాడులు జరిపారు. 26,500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేయడంతోపాటు, 1,750 లీటర్ల ఐడి మద్యం, 100 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 12 కేసులు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో, ఏప్రిల్ 7, 8 తేదీలలో జరిగిన సంయుక్త దాడుల్లో పార్వతీపురం, కురుపాం, సాలూరు తదితర స్టేషన్ల నుంచి 71 మంది ఎక్సైజ్ సిబ్బంది, ఒడిశాలోని కొరాపుట్ జిల్లా నుంచి 15 మంది అధికారులు పాల్గొన్నారు. ఎగువ బోతడపల్లి, జయకోట, కుత్రుబంకిడి ప్రాంతాల్లో దాడులు జరిపి, 22,900 లీటర్ల పైగా బెల్లం ఊట ధ్వంసం చేశారు. 260 లీటర్ల ఐడి మద్యం, 15 కిలోల అమోనియా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో, ఏప్రిల్ 3న తెలంగాణ సరిహద్దు వెంబడి గుండువారి గూడెం, పిచ్చుకులపాడు ప్రాంతాల్లో రెండు విడతల్లో దాడులు జరిగాయి. ఆంధ్ర, తెలంగాణ నుంచి వచ్చిన 120 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. 25,300 లీటర్ల బెల్లం ఊట, 260 లీటర్ల ఐడి మద్యం, 120 కిలోల బెల్లం, 10 కిలోల అమోనియా స్వాధీనం చేశారు. గత డిసెంబర్ 24న వలువ, కెరడ ప్రాంతాల్లో కూడా 11,200 లీటర్ల బెల్లం ఊట, 200 లీటర్ల ఐడి మద్యం ధ్వంసం చేశారు. మొత్తం 3 కేసులు నమోదయ్యాయి. చిత్తూరు జిల్లాలో, తమిళనాడు అధికారులతో కలిసి ఏప్రిల్ 5న రామకుప్పం మండలంలోని దేవరాజకుప్పం, కొర్నాలతండ ప్రాంతాల్లో దాడులు జరిగాయి. ఇక్కడ మద్యం తయారీకి సిద్ధం చేసిన 50 బ్రేవింగ్ యూనిట్స్ ను ధ్వంసం చేయడం జరిగింది. 2 కేసులు నమోదు అయ్యాయి. అనంతపురం జిల్లాలో, ఏప్రిల్ 12న గూటి, కల్యాణదుర్గం, బీకే సముద్రం స్టేషన్ పరిధిలో కర్ణాటక సరిహద్దు వెంట దాడులు జరిపారు. అనంతపురం ఎన్ఫోర్స్మెంట్, ఈ ఎస్ టి ఎఫ్, గూటి, బీకే సముద్రం, కల్యాణదుర్గం స్టేషన్ల సిబ్బంది పాల్గొన్న ఈ దాడుల్లో 950 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 6 లీటర్ల ఐడి మద్యం స్వాధీనం చేసుకున్నారు. 6 మందిని నిందితులుగా గుర్తించారు. ఏప్రిల్ 13న అనంతపురం , శ్రీ సత్యసాయి జిల్లాల్లో గుంటకల్, కల్యాణదుర్గం, కదిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు జరిగాయి. మొత్తం 5 కేసులు నమోదు కాగా, 745 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి, 26 లీటర్ల ఐడి మద్యం స్వాధీనం చేసుకుని 6 మందిని అరెస్టు చేశారు. ఈ మొత్తం ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడంలో కమిషనర్ నిషాంత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వం, అన్ని రాష్ట్రాల అధికారులతో చేపట్టిన సమన్వయం వల్ల సరిహద్దు ప్రాంతాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందిన అక్రమ మద్యం దందాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. "నవోదయం 2.0లో భాగంగా ఈ చర్యలు నిరంతరం కొనసాగుతాయి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, చట్టబద్ధ వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇది అత్యంత అవసరం," అని తెలిపారు. ఈ కార్యాచరణ ద్వారా రాష్ట్రం అంతటా అక్రమ మద్యం నిర్మూలనకు గట్టి పునాది పడినట్లైంది. సరిహద్దు పోలీసు, ఎక్సైజ్ విభాగాల మధ్య సమన్వయంతో ఈ తరహా చర్యలు కొనసాగించేందుకు

# భారత రాజ్యాంగ పితామహుడు భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి : భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపకల్పనలో కీలకపాత్ర పోషించాడని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని గణేష్ సర్కిల్ లో ఉన్న ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు న్యాయం కల్పించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ద్వారానే ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాలు సమాన హక్కులు న్యాయం పొందుతున్నారని తెలిపారు. నేటి బావి భారత పౌరులు కష్టపడి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పుడే అంటరానితనాన్ని నిర్మూలించవచ్చని ఎమ్మెల్యే వెల్లడించారు. అంబేద్కర్ ఆలోచనలు పోరాటాలు మన అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన బాటలో మనమంతా కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు. భారతదేశానికి తొలి న్యాయ శాఖ మంత్రిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలందించారని తెలిపారు ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయి అంటే ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మధ్యప్రదేశ్లోని మౌత్ చిన్న కు గ్రామంలో జన్మించి ఎన్నో అవమానాలను ఎదుర్కొని అంచలంచలగా ఉన్నత శిఖరాలకు ఎదిగిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ ఉన్నారు ఆయన 11 భాషల్లో ప్రావీణ్యం పొందాలని సుమారు 64 భాషల్లో మాస్టర్ డిగ్రీ సంపాదించుకున్న న్యాయ కోవిదులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు. అంటరానితనం ,కుల వివక్షత ఇతర సామాజిక అన్యాయాలను నిర్మూలించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అత్యంత కృషి చేశారని కొనియాడారు. కులవివక్ష, అంటరానితనం పూర్తిగా అంతరించిపోవాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధివహించాలని సూచించారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా నేడు అన్ని వర్గాలు సమాన హక్కులు ఫలాలు అనుభవిస్తున్నారని తెలిపారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ ఎంతో వెనుకబడిన కులాలు నేడు సమాన హక్కులు పొందుతున్నాయి అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే ముఖ్య కారణం అన్నారు అలాంటి మహెూన్నత వ్యక్తులను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. సోషియల్ వెల్ వెల్ఫేర్ జిల్లా అధికారి రంగ ప్రసాద్ , పుట్టపర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ దాస్ , పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, ఎస్సీ డైరెక్టర్ బేకరి గంగాధర్ , ఎస్సీ,ఎస్టీ కుల సంఘాల నాయకులు ,డి ఆర్ డీ ఏ వెలుగు పిడి నరసయ్య ,ఇతర ప్రజాప్రతినిధులు ఓబులేసు ,తిప్పయ్య, కూటమి పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ యశోద రాయుడు , సామకోటి ఆదినారాయణ ,టీడీపీ పట్టణ కన్వీనర్ రామాంజి జి నేయులు ,శుభ చంద్ర , గంగాధర్ నాయుడు , సురేష్ చౌదరి, శ్రీనివాస్ నాయక్ ,సుబ్రమణ్యం ,కృష్ణ ప్రసాద్ , అధికారులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,ఆర్డీఓ సువర్ణ, ఎస్సీ ఎస్టీ బీసీ

# చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్లు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

### రూ.425 కోట్లతో హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కొత్తచెరువు : హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులు నింపి చివరి ఆయకట్టు రైతాంగానికి నీరు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామ సమీపంలో జలవనరుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కాంక్రీట్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు .కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఇరిగేషన్ ప్రాజెక్టులకు తిరిగి పెద్దపీట వేసి రైతుల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు అందుకనుగుణంగా రూ 2 వేల కోట్లతో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి చిత్తూరు జిల్లా వరకు హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను వంద రోజుల్లో పూర్తి చేసే విధంగా బృహెూత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 68 కిమీ లో వరకు రూ.425 కోట్లతో ఈ లైనింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇవి పూర్తి అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీ నీవా కాలువ ద్వారా 40 టీఎంసీలు నీళ్లు లభించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం 1200 క్యుసెక్కులు నీరు మాత్రమే అందుతున్నాయని ఈ లైనింగ్ పనులు పూర్తి చేసుకుంటే ఈ ప్రాంతానికి సుమారు 2800 క్యుసెక్కులు నీరు తీసుకోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లు కృష్ణా జిల్లాలతో నింపితే ఈ ప్రాంతమంతా మరో కోస్తాంధ్ర గా మారుతుందని తెలిపారు. రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతం ఉమ్మడి అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ప్రాజెక్టు ఒక వరమన్నారు. దేశంలో రాజస్థాన్లోని జై సల్మేర్ తర్వాత అత్యంత కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లా లో సుమారు 19 సార్లు కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందుల్లో పడ్డారని తెలిపారు ఈ ప్రాంతంలో రక్తం సులువుగా దొరుకుతుందేమో కానీ నీటి చుక్క దొరకడం చాలా కష్టమన్నారు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎంతో దూర దృష్టితో ఆలోచన చేసి రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో హంద్రీనీవా ప్రాజెక్టు సృష్టికర్త అన్నారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణాజిల్లాలు తీసుకొచ్చి ఈ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి పేరుగాంచిన కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. దేశంలోనే అత్యంత ఎత్తిపోతల పథకాలు కలిగిన ప్రాజెక్టు హంద్రీ నీవా మాత్రమే అని పేర్కొన్నారు. 40 టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 2800 క్యూసెక్కుల నీటిని ఈ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ లైనింగ్ పనులు జులై 10 లోపల పూర్తి చేస్తే వచ్చే సెప్టెంబర్ మాసంలో పుట్టపర్తి నియోజకవర్గం లో ఉన్న చెరువులకు నీళ్లు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకుంటామని తెలిపారు ఈ పనులను అత్యంత నాణ్యంగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అదేవిధంగా ఈ లైనింగ్ పనులు చేపట్టే క్రమంలో భాగంగా రైతులు పొలాల్లో కు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేందుకు కాలువలోపై బ్రిడ్జిలు నిర్మించాలని రైతులు తరపున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్సీ తాజా స్వరూప్ ఈ ఈ వెంకటేశ్వర్లు , ఆర్ వి ఆర్ ఎండి రాయల్ రఘు వైస్ ప్రెసిడెంట్ రఘురామరాజు డైరెక్టర్ కృష్ణయ్య కాంట్రాక్టర్ అనూప్, డి ఎ శ్రీనివాస్ జై ప్రసన్న మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి కొత్తచెరువు పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క శ్రీనివాసులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, పోతులకుంట టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి వెంకట్ నారాయణ ఈశ్వర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సుధాకర్ కంపెనీ ప్రతినిధులు సయ్యద్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. కొత్తచెరువు,బుక్క పట్నం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా కొత్తచెరువు,బుక్క పట్నం లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక కూటమి నాయకులు , ఎస్సీ సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానికులు ఏర్పాటుచేసిన కేక్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొత్త చెరువు,బుక్క పట్నం

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com